సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com/leaderramanamurthy/

www.twitter.com/leaderramanamurthy/

శనివారం • 10 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 222 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటూ జూనియర్ డాక్టర్లు సమ్మెలో భాగంగా శుక్రవారం ఘోష ఆసుపత్రిలో డాక్టర్లు విధులకు హాజరుకాకపోవడంతో చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్న స్టాఫ్ నర్స్ ఫోటో : జి. తిరుపతిరావు, న్యూస్‌లీడర్

గంటా ఇంట్లో మళ్లీ

పెళ్ళి గంట?





సాయి పల్లవిపై రవితేజ ఫిదా...

యూ ట్యూబ్‌లో హల్‌చల్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ సినీనటి సాయిపల్లవిని పెళ్ళి చేసుకోబోతున్నాడా? ఇప్పటికే పురపాలక శాఖ మంత్రి నారాయణ కుమార్తెను రవితేజ పెళ్ళి చేసుకొని కాపురం చేస్తున్న విషయం తెలిసిందే. వీరికి ఒక కుమారుడు కూడా వున్నాడు. అయితే సాయి పల్లవితో



https://youtu.be/quWl0Gla6Ys

రవితేజ పెళ్ళి విషయం సామాజిక మాద్యమాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. అయిన ప్పటికీ ఇటు గంటా గాని, అటు నారాయణ గాని సామాజిక మాద్యమాల్లో వస్తున్న వార్తలను ఖండించ డంలేదు. అధికారికంగా గంటా శ్రీనివాసరావుకు బహు భార్యలు లేక పోయినా మంత్రి నారాయణకు మాత్రం బహు భార్యలు ఉన్నారు. తన రెండవ భార్య కుమార్తెనే గంటా రవితేజకు ఇచ్చి పెళ్ళి చేయడం జరిగింది. అయితే వీళ్ళిద్దరూ బాగానే కాపురం చేసుకుంటున్నారను కుంటున్న సమ యంలో సాయి పల్లవితో రవితేజ పెళ్ళి వార్త పిడా గులా పడింది. ఈ

మిగతా 2లో ▶



తహశీల్దార్ వేణుగోపాల్‌పై

కోర్టు ధిక్కార కేసు

ఉమ్మడి హైకోర్టులో కేసు

గాజువాక కోర్టులో హాజరు



పూర్వపు తహశీల్దార్ వేణుగోపాల్

గాజువాక, న్యూస్‌లీడర్ : గాజువాక పూర్వపు తహశీల్దార్ టి వేణుగోపాల్‌పై కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఉమ్మడి హైకోర్టులో కోర్టు ధిక్కార కేసు నమోదు కాగా, ఆయన గాజువాక కోర్టులో గురువారం హాజరయ్యారు. హైకోర్టులో నమోదైన కోర్టు ధిక్కార కేసును న్యాయమూర్తి విచారణ నిమిత్తం గాజువాక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టుకు బదిలీ చేశారు. దీనిపై విచారణకు తహశీల్దార్ వేణుగోపాల్ శుక్రవారం హాజరయ్యారు. వివరాల్లోకి

మిగతా 2లో ▶

ఇక మరణించాలనుకుంటే

ఓ అవకాశం

సుప్రీంకోర్టు సంచలన తీర్పు



ఢిల్లీ: విధిలేని పరిస్థితుల్లో గత్యంతరం లేక మరణించాలని భావించే వారికి వారు కోరిన అవకాశాన్ని దగ్గర చేయాలని సుప్రీంకోర్టు కీలక రూలింగ్ ఇచ్చింది. స్వచ్ఛంద మరణంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం అందుకు అనుమతించింది. ఇప్పటికే స్వచ్ఛంద మరణంపై నియమ నిబంధనలను తయారు చేసిన కేంద్రం దాన్ని కోర్టుకు అందించగా, విచారించిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం, కొద్దిసేపటి క్రితం తీర్పును వెలువరించింది. బతికేందుకు ఎటువంటి మార్గమూ లేదని అన్ని విధాలుగా తేలిపోయిన తరువాత, స్వచ్ఛంద మరణాన్ని కోరుకునే హక్కు న్యాయమైన హక్కేనని పరిగణిస్తున్నామని ధర్మాసనం పేర్కొంది. పౌరులకు గౌరవంగా మరణించే హక్కు ఉందని అభిప్రాయపడ్డ న్యాయమూర్తులు, విధివిధానాలకు

మిగతా 3లో ▶

మళ్లీ అదే తీరు

ఉభయ సభల్లో గందరగోళం

- హోదాకై టీడీపీ, రిజర్వేషన్‌లకై టీఆర్ఎస్
- కొనసాగిన వాయిదాల పర్వం
- లోక్‌సభ సోమవారానికి, రాజ్యసభ సాయంత్రానికి వాయిదా



ఢిల్లీ : పార్లమెంట్ ఉభయ సభల్లో సభ్యులు మళ్లీ అదే తీరు కనబరిచారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలను చెందిన సభ్యులు తమ డిమాండ్ల సాధనకు మరింత పట్టుబిగిస్తున్నారు. సభ ప్రారంభం నుండే తమ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ తమ నిరసన నినాదాలు చేస్తుండడంతో సభలు హోరెత్తిపోతున్నాయి. సభాధ్యక్షులు ఎంత చెప్పినా

మిగతా 2లో ▶

పెళ్లి నాడే కాళరాత్రి

రాత్రి పెళ్లి... ఈ తెల్లవారుజామున వరుడు సహా ఐదుగురి మృతి

- వధువుకు గాయాలు
- ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- చెట్టును ఢీకొన్న ఇన్నోవా వాహనం





కొణిజెర్ల : ఖమ్మం జిల్లా కొణిజెర్ల సమీపంలో ఇన్నోవా వాహనం చెట్టును ఢీకొన్న సంఘటనలో ఐదుగురు మృతి చెందగా నలుగురికి గాయాలయ్యాయి. వర్ధన్నపేటకు చెందిన అచ్చి రామ కృష్ణ ప్రసాద్‌కు తూర్పు గోదావరి జిల్లా

మిగతా 3లో ▶

11 కేసుల్లో ఏ-1 నిందితుడిని

ఫాలో కావాలా?

జగన్ వ్యాఖ్యలపై స్పందించిన చంద్రబాబు

- పార్లమెంట్ వద్ద నిరసనలు కొనసాగించండి
- ఎంపీలకు చంద్రబాబు ఆదేశం



అమరావతి, న్యూస్‌లీడర్ : ఆక్రమాస్తులు, క్విడ్ ప్రోకోలకు సంబంధించి 11 కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తిని తాను అనుసరించడం ఏంటని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఉదయం ఎంపీలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తాము అవిశ్వాసం పెడతామని, టీడీపీ మద్దతివ్వాలని జగన్ డిమాండ్ చేయడాన్ని

మిగతా 3లో ▶



ఇంకా కేంద్రం సాయం చేస్తుందనే ఆశా... లేక ఏమైనా కేసులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆలోచిస్తున్నారా సార్..!

స్వచ్ఛ సర్వేక్షణ్.... సూపర్

- సర్వేలో జీవీఎంసీ జోరు
- ఏపీలో నెంబర్ 1
- దేశంలో మూడో స్థానం పదిలం
- ఫస్ట్,సెకండ్ రేసులో పరుగులు
- ఈనెల 10తో ముగియనున్న గడువు
- అనుకూలంగా ప్రజాభిప్రాయం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వచ్ఛ సర్వేక్షణ్- 2018 సర్వేలో మహా విశాఖనగరపాలక సంస్థ (జీవీఎంసీ) తమ సత్తా చాటుతోంది. పోటీ నగరాలు ఎక్కువైనా గత ఏడాది సాధించిన మూడో స్థానాన్ని పదిలం చేసుకుంటూనే తొలి రెండు, ఒకటి స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రజాభిప్రాయ సర్వేలో జోరు పెంచింది. ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్‌లో నెంబర్ వన్ స్థానంలో వుండగా, దేశ వ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్-2018 సర్వేలో రాజస్థాన్ మొదటి స్థానం, మధ్యప్రదేశ్ ద్వితీయ స్థానం, ఆంధ్రప్రదేశ్ తృతీయ స్థానాల్లో మెజార్టీ కలిగి వున్నాయి.అయితే ఈ మూడు రాష్ట్రాలు ఫస్ట్,సెకండ్, థర్డ్‌కు ఆధిక్యతలో పెద్ద తేడా లేకపోవడంతో ఈ నెల 10 వతేదీ (శనివారం) నాటికి ప్రస్తుత ఆధిక్యత

మిగతా 3లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

తహశీల్దార్ వేణుగోపాల్‌పై కోర్టు ధిక్కార కేసు

(మొదటిపేజీ తరువాయి)

వెళితే కణితి రెవెన్యూ సర్వేనెంబర్ 241లో నాలుగు సెంట్ల భూమిని అప్పటి తహశీల్దార్ వేణుగోపాల్ ప్రహరీ గోడలు నిర్మించి రక్షణ కల్పించారు. అయితే ఈ భూమి ప్రభుత్వ భూమికాదని జిరాయితీ భూమిగా పేర్కొంటు హైకోర్టును యజమానులు ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు డైరక్టక్షన్‌ను సయితం తహశీల్దార్ వేణుగోపాల్ పరిగణనలోకి తీసుకోక పోవడంతో కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఈ కేసు విచారణ నిమిత్తం హైదరాబాద్‌లోని ఉమ్మడి కోర్టుకు హాజరు కావల్సి ఉంది. అయితే గాజువాక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరయ్యేందుకు హైకోర్టు అనుమతించింది. దీంతో తహశీల్దార్ వేణుగోపాల్ శుక్రవారం కోర్టుకు స్వయం హాజరయ్యారు. కేసును గాజువాక జూనియర్ సివిల్ జడ్జి ఈనెల 15వ తేదీకి వాయిదా వేశారు. కాగా, గాజువాక తహశీల్దార్‌గా సిసిఎల్ఎ నుంచి శిక్షణ పేరుతో వచ్చిన టి వేణుగోపాల్‌ను ఇటీవల సిసిఎల్ఎకు పంపారు. దీంతో ఆయన స్వయంగా సొంత కారులో కోర్టుకు హాజరయ్యారు.

గంటా ఇంట్లో మళ్ళీ పెళ్లి గంట?

(మొదటిపేజీ తరువాయి)

వార్త దావణంలా వ్యాపిస్తోంది. ఫిదా సినిమాలో అద్భుతంగా నటించిన సాయిపల్లివి తెలుగు ప్రేక్షకుల పాలిట ప్రేమదేవతగా మారింది. విదేశాల్లో ఈమధ్యనే ఎంబిబిఎస్ పూర్తిచేసుకున్న ఈ తమిళమ్మాయి సాయిపల్లవిని ఫిధా సినిమాలో రవితేజ చూశాడని, అప్పుడే తన మనస్సు సాయిపల్లవిపై పారేసుకున్నాడన్నది సామాజిక మాధ్యమాల కథనం. ఇంతటితో ఆగకుండా సాయిపల్లవితో రవితేజ ఈవిషయాన్ని చెప్పేశాడని అయితే ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తనకు పెళ్ళి ప్రతిపాదనలు లేవని, అయినా ఈవిషయాన్ని తన తల్లిదండ్రులతోనే మాట్లాడుకోవాలని చెప్పిందట. అయినా రవితేజ ఆగకుండా తన తండ్రి గంటా శ్రీనివాసరావు ద్వారానే ఈవిషయాన్ని సాయిపల్లవి తల్లి దండ్రులతో రవితేజ అడిగించాడట. అయినా ఆమె తల్లిదండ్రులు అంగీకరించలేదట. మరో మూడేళ్ళ వరకూ పెళ్ళి ఊసు ఎత్తొద్దన్నారట. గంటా శ్రీనివాసరావు మాత్రం సాయిపల్లవి తల్లిదండ్రుల్ని ఒప్పించే ప్రయత్నం చేస్తూ ముందు నిశ్చితార్ధం చేసుకుందామని, తరువాత మీరన్నట్లే మూడేళ్ళు ఆగి పెళ్ళి చేద్దామని గంటా శ్రీనివాసరావు చెప్పారట. ఇదీ సామాజిక మాధ్యమాల కథనం. ఈ కథనం యూట్యూబ్‌లో హల్‌చల్ చేస్తోంది. అయితే ఈవార్తను మంత్రులిద్దరూ ఖండించలేదు. యూట్యూబ్ కథనాన్ని నిలువరించనూ లేదు. ఇప్పటికీ ఈ యూట్యూబ్‌ను దాదాపు మూలు లక్షల మంది వీక్షించారు. ప్రస్తుతం వున్న భార్యను కొనసాగిస్తూనే పిల్లనిచ్చిన మామ నారాయణ బాటలోనే సాయిపల్లవిని పెళ్ళిచేసుకుని రెండవ బార్యగా డిక్లేర్ చేస్తారా? అన్న విషయంపై కూడా చర్చ జరుగుతోంది.

త్రిపుర సీఎంగా విప్లవ్ దేవ్ ప్రమాణస్వీకారం



అగర్తల: త్రిపురలో భాజపా ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్రానికి తొలి భాజపా ముఖ్యమంత్రిగా విప్లవ్ కుమార్ దేవ్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. అగర్తలలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ తతగత రాయ్ ఆయన చేత ప్రమాణం చేయించారు. ఉపముఖ్యమంత్రిగా జిష్ణు దేవ్ బుర్మాన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, పార్టీ అగ్రనేతలు ఎల్‌కే అద్వాణీ, మురళీ మనోహర్ జోషీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ తదితరులు హాజరయ్యారు. ఇటీవల జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ చారిత్రక విజయం సాధించిన విషయం తెలిసిందే. 25ఏళ్లుగా అధికార పీఠాన్ని అధిరోహించిన సీపీఎం కూటమిని గద్దెదించి భాజపా అక్కడ జయకేతనం ఎగురవేసింది. మొత్తం 59 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగగా.. భాజపా 35 స్థానాల్లో గెలుపొందింది. భాజపా భాగస్వామ్య పక్షంగా ఉన్న ఇండీజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర(ఐపీఎఫ్‌టీ) 8 స్థానాల్లో విజయం సాధించింది. సీపీఎం కూటమికి కేవలం 16 స్థానాలే దక్కడం గమనార్హం.

మళ్లీ అదే తీరు

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులు మెట్టుదిగకపోవడంతో ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతూ వుంది. శుక్రవారం కూడా ఇటు రాజ్యసభ, అటు లోక్ సభల్లో యధావిధిగా పలువురు ఎంపీలు తమ నిరసన తెలియచేశారు. ఎంతో కీలకమైన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు సభ్యుల నిరసనల మధ్య వాయిదాలు మీద వాయిదాలు పడుతున్నాయి. లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన చట్టం అమలు అంశాన్ని లేవనెత్తుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యులు సభలో ఆందోళన చేపట్టారు. అదే సందర్భంలో అటు తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు కూడా తమ రాష్ట్రంలో రిజర్వేషన్ అంశంపై సభలో నిరసన తెలిపారు. దీంతో లోక్‌సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను ముందు మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభ కూడా సజావుగా సాగకపోవడంతో సభను సోమవారంకు స్పీకర్ వాయిదా వేశారు. ఇక రాజ్యసభలో కూడా ఏపీకి చెందిన తెలుగుదేశం, వైఎస్ఆర్‌సీపీ, కాంగ్రెస్ సభ్యులు హోదాకై పట్టుబట్టారు. స్పష్టమైన ప్రకటన చేయాలంటూ డిమాండ్ చేశారు. సభలో ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ నినాదాలు చేయడంతో రాజ్యసభ సజావుగా సాగలేదు. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్యనాయుడు ఎంత చెప్పినా సభ్యులు తగ్గలేదు. ఈ సందర్భంగా పలువురు ఏపీ ఎంపీలకు ఇతర రాష్ట్రాలకు చెందిన పలు పార్టీ నేతలు, ఎంపీలు తమ సంఘీభావాన్ని తెలియచేశారు.

సుజనా, అశోక్ రాజీనామాలకు రాష్ట్రపతి ఆమోదం

పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు కేంద్ర మంత్రి పదవులకు రాజీనామాలు చేసిన తెలుగుదేశం పార్టీ సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు, సుజనాచౌదరి రాజీనామాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న పౌరవిమానయాన శాఖ మంత్రి అశోక్‌గజపతిరాజు,శాస్త్ర, సాంకేతికశాఖ సహాయమంత్రి సుజనాచౌదరి గురువారం సాయంత్రం 6 గంటలకు ఢిల్లీలోని 7-లోకకల్యాణ్‌మార్గ్‌లో ప్రధాని నరేంద్రమోదీని కలిసి తమ రాజీనామా లేఖలను అందచేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా వారిద్దరితో ప్రధాని దాదాపు 10 నిమిషాల పాటు సంభాషించారు. తఅశోక్‌గజపతిరాజు మాత్రం ఎలాంటి కారణాలు చెప్పకుండా తాను పదవికి రాజీనామా చేస్తున్నానని, దాన్ని ఆమోదించాలని కోరారు. ఆ రాజీనామా లేఖలను ప్రధాని రాష్ట్రపతి వద్దకు పంపించడంతో వాటిని ఆయన ఆమోదించారు.

టీడీపీ వ్యూహ కమిటీ ఏర్పాటు

ఒక వ్యూహ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిటీని ప్రకటించారు. కమిటీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మంత్రులు యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, కాల్వ శ్రీనివాసులతో పాటు మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్, సలహాదారులు పరకాల ప్రభాకర్, కుటుంబరావు ఉన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కమిటీ సభ్యులు రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు నిశితంగా గమనించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు పార్టీ పరిస్థితిని సమావేశంలో విశ్లేషించారు. భారతీయ జనతాపార్టీ తో పొత్తు మూలంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అదనంగా ఒరిగిందేమీ లేదన్నారు. సాధారణ ఎన్నికల కంటే ముందే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల తరువాత భారతీయ జనతాపార్టీతో పొత్తు పెట్టుకున్నామని, పొత్తు తరువాత జరిగిన 2014 సార్వత్రిక ఎన్నికల్లో భాజపా వల్ల తెదేపాకు అదనంగా ఓట్లు ఏమీ పడలేదని సమావేశంలో పేర్కొన్నట్టు తెలియవచ్చింది. పొత్తులేకుండా ఎన్ని ఓట్లు వచ్చాయో పొత్తు తర్వాత అవే ఓట్లు తెలుగుదేశం పార్టీకి వచ్చాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి ఏదైనా మేలు జరుగుతుందేమోనన్న ఉద్దేశంతోనే పొత్తు పెట్టుకున్నామన్నారు. అయితే మిత్ర ధర్మాన్ని పాటించకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కేంద్ర మంత్రులతో రాజీనామాలు చేయించిన తర్వాత ప్రజాభిప్రాయం ఎలా ఉందని నేతలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. 98 శాతం మంది ప్రజలు ఈ నిర్ణయాన్ని అభినందిస్తున్నారని మంత్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేంద్ర మంత్రివర్గం నుంచి తెలుగుదేశం ఎంపీలు వైదొలిగినందున కేంద్ర సాయంతో రాష్ట్రంలో అమలయ్యే ప్రాజెక్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన ప్రత్యామ్నాయాలపై చంద్రబాబు దృష్టి సారించారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
శనివారం 10-3-2018

రెండోరోజుకు చేరిన జూడాల నిరవధిక సమ్మె

విశాఖసిటీ, న్యూస్‌లీడర్ : ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి తమన్యాయమైన డిమాండ్లు పరిష్కరించక పోతే ఈనెల 10వతేదీనుంచి అత్యవసర సేవలకు కూడా హాజరుకాలేమని జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కోదండరాం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జూడాల నిరవధిక సమ్మెలో బాగంగా విశాఖలో పలు ఆసుపత్రులలో జూడాలు విదులను బహిష్కరించారు. దీనిలో బాగంగా శుక్రవారం కేజీహెచ్, వీజీహెచ్ తదితర ఆసుపత్రులలో ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎంసీ పరిధిలో వున్న జూడాలకు గత సెప్టెంబర్ నుంచి ఏరియర్స్ రాకపోయినా ప్రభుత్వం గాని, వైద్యఆరోగ్యశాఖ ముఖ్యఅధికారులు గాని పట్టించుకోవడంలేదన్నారు. ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

ఏపీసెట్ నోటిఫికేషన్ విడుదల

తెలుగు ఆంగ్ల మాద్యమాల్లో ప్రశ్నాపత్రం
ఏయూ వీసీ నాగేశ్వరరావు



ఏయూ క్యాంపస్, న్యూస్‌లీడర్ : ఏపీస్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్-2018 పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు రెండో పేపర్ ప్రశ్నాపత్రంలో కొన్నిసబ్జెక్టులకు తెలుగు ఆంగ్ల మాధ్యమాల్లో ప్రశ్నలు ఇస్తున్నట్లు ఆంధ్రాయనివర్సిటీ వైస్ చాన్సిలర్ జి.నాగేశ్వర్రావు తెలిపారు. శుక్రవారం ఏయూ సెనేట్ హాలులో మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ ఈనెల 18వతేదీ ఏపీసెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని , ఆన్‌లైన్లో ధరఖాస్తుచేసుకొనుటకు ఈనెల 26ఆఖరితేదీ అని, ఒక్కరిజిస్ట్రేషన్ ఫీజు మాత్రమే చెల్లించి మేనెల 2వతేదీ వరకూ ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మే10వతేదీ వరకూ రూ.1000, మే21వతేదీ వరకూ రూ.2000, జూన్6వతేదీవరకూ రూ.5000, అపరాధ రుసుముతో పరీక్షకేంద్రాల వద్ద చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు కేంద్రాలలో విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, అనంతపురం, నెల్లూరు, తిరుపతి లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూజీసీ ఆదేశాలమేరకు 31 సబ్జెక్టులకు పరీక్ష నిర్వహిస్తున్నప్పటికీ కామర్స్, ఎకనామిక్స్, ఎడ్యు కేషన్, హిస్టరీ, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, సోషల్‌వర్క్ తదితర ఏడు సబ్జెక్టులకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో రెండో పేపర్లో ప్రశ్నలుం టాయని, మిగతా 24సబ్జెక్టులకు ఒక్క ఆంగ్ల భాషలో మాత్రమే ప్రశ్నలుంటాయని తెలిపారు. ఏపీసెట్ పరీక్ష రెండు పేపర్లుంటుందని మొదటి పేపర్ ఉదయం 9.30గం. నుంచి 10.30గం. వరకూ జరుగు తోందని ప్రశ్నాపత్రం అన్ని సబ్జెక్టు లవారికి ఆంగ్లమాధ్యమంలోనే వుంటుందన్నారు. రెండో పేపర్ ఉదయం 11గం.నుంచి మద్యాహ్నం 1గం.వరకూ జరుగుతుందన్నారు. యూజీసీ సిఎస్ఆర్ నెట్‌లలో సిలబస్ మాత్రమే వుంటుం దన్నారు. మొదటి పేపర్ ఓఎంఆర్ షీట్లలో బబ్లింగ్ విదానం ద్వారా సమాదానాలు చేయాలన్నారు. నెగిటివ్ మార్కులుండవన్నారు. గతసంవత్సరం 43017 మంది దరఖాస్తుచేయగా 32282 మంది పరీక్షకు హాజరయ్యారని వీరిలో 2229 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. యూజీసీ కేవలం ఆరుశాతం మందినే సెలెక్ట్ చెయ్యమని చెప్పినప్పటికీ రిజర్వేషన్ల ప్రాతిపదికన 6.9శాతం మందిని తీసామన్నారు. ఈసంవత్సరం కూడా గతంలో వలే అభ్యర్ధులు హాజరవుతారని ఆశా బావం వ్యక్తంచేస్తున్నామన్నారు. ఈపరీక్ష రాసేం దుకు వయోపరిమితి లేదని, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన, ఫైనల్ ఇయర్ రాస్తున్న అభ్యర్ధులు కూడా అర్హులేనన్నారు. ఫైనల్ ఇయర్ రాస్తున్న వారు వారి ఉత్తీర్ణత అనంతరం ప్రొవిజినల్ సబ్‌మిట్ చేసిన తరువాత మాత్రమే ఏపీసెట్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఏమైనా సందేహాలుంటే ఏపీసెట్‌ఏయూ ఏ జీమెయిల్.కాం లోగాని, 0891 2730148/147 ఫోన్ నెంబర్లలో సంప్రదిం చాలన్నారు. పూర్తివివరాలకు ఏపీసెట్. నెట్.ఇన్, ఆంధ్రా యూనివర్సిటీ.ఈడియూ.ఇన్ వబ్‌సైట్లలో సంప్రదించాలన్నారు. ఈకార్య క్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వర్రావు, ఏపీసెట్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఐఏఎస్‌లకు అభివందనం

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మూర్తియాదవ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆర్డీవో వెంకటేశ్వర్లు అవినీతిని వెలికితీసి ,ప్రభుత్వానికి సరెండర్ చేసి రూ.600కోట్ల విలువైన భూములను కాపాడిన విశాఖజిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ సృజనలకు వైసీపీ తరుపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి పీతల మూర్తియాదవ్ తెలిపారు. శుక్రవారం మద్దిలపాలెం వైసీపీ కార్యాలయంలో మీడియాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 సంవత్సరం నుంచి ఆర్డీవో సుమారు 60 అప్పిలేట్లు



ఇచ్చారని వాటిలో కేవలం 9 మాత్రమే ప్రస్తుతానికి వెలికితీశారని ఇంకా అన్నీ పరిశీలిస్తే మరింత బాగోతం బయటపడుతోందన్నారు. సుమారు 28.84 ఎకరాల డీనోటిఫైడ్ భూమిని మరల నోటిఫై చేయడం వైసీపీ చేసిన కృషికి ఫలితంగా బావిస్తున్నామన్నారు. అలాగే ఏపీఐఐసీ ల్యాండ్‌ను సిఎంఆర్ ను బెదిరించి లోకేష్‌కు కట్టబెడదామనుకుంటున్న చంద్రబాబు ఆలోచనల్ని కట్టిపెట్టాలన్నారు. వుడీ వీసీ నిబందనలకు విరుద్దమని ప్రభుత్వానికి లేఖ రాసినప్పటికీ ఏకపక్షదోరణితో చంద్రబాబు వ్యవహరిస్తు న్నారన్నారు. అప్పటి కలెక్టర్ యువరాజ్ దసపల్లా భూముల్ని 22ఏ లో పొందుపరిస్తే హైకోర్టు సింగిల్ జడ్జితీర్పుతో వాటిని కాజేసే ప్రయత్నం చేశారని అయితే డబుల్ బెంచ్ చీఫ్ జస్టిస్ రమేష్‌రంగనాధన్ సింగిల్ బెంచ్ తీర్పును కొట్టివేస్తూ ఆభూముల్ని ప్రభుత్వ ఆదీనంలోనే వుంచాలన్నారని తెలిపారు. విశాఖ నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లో వున్న విలువైన భూముల్ని ప్రభుత్వ పెద్దలు గెద్దల్లా తన్నుకు పోతున్నారని, వారిభారినుంచి ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాలని ఐఏస్‌లకు విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ శ్రేణులు కాంతారావు, అజాంఅలీ, పెసల శ్రీను, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



11న ట్రైథ్లాన్ చాంపియన్‌షిప్ పోటీలు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : నగరంలో ప్రతిష్మాతకంగా ట్రైథ్లాన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 11వ తేదీన బీచ్‌రోడ్డు ఆక్వా కాంప్లెక్స్ దరి జరగనున్నట్లు ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడాహబ్‌గా మారుతున్న విశాఖలో అనేక జాతీయ అంతర్జాతీయ క్రీడలకు వేదిక అవ్వడం ఆనందాయకమన్నారు. ఇండియన్ ట్రైథ్లాన్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న సీనియర్ నేషనల్ ట్రైథ్లాన్ పోటీలు ఆకర్షణీయంగా నిలవనున్నాయని చెప్పారు. సంస్థ ప్రధాన కార్యదర్శి డి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ కార్యక్రమం పోస్టర్ ఎమ్మెల్యే గణబాబు చేతులు మీదుగా ప్రారంభించడం ఆనందంగా వుందన్నారు. అలాగే ఈ క్రీడలు స్విమింగ్ 1.50 కిలో మీటర్ వుంటుందని జీవిఎంసీ అక్వా కాంప్లెక్స్‌లో జరగనున్నట్లు వెల్లడించారు. సైకిలింగ్ 40 కిలోమీటర్లు, రన్నింగ్ 10 కిలోమీటర్లు కురుపాం సర్కిల్ నుండి ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర పోలిసు కమిషనర్ యోగంద్ ముఖ్య అతిథిగా హాజరౌవుతారని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు ఎస్. దానయ్య, ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రతినిధి టిఎస్ఆర్ ప్రసాద్, బీవిఎస్. కిరణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వాచ్‌మెన్ లకు పనిభద్రత కల్పించాలి

వాచ్‌మెన్లసంఘం జిల్లా అధ్యక్షుడు వామనరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖలో అపార్టు మెంట్లు, పార్కులలో వాచ్‌మెన్లుగా పనిచేస్తున్న వారికి పనిభద్రత కల్పించాలని వాచ్‌మెన్లసంఘం జిల్లా అధ్యక్షుడు వామనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద వాచ్‌మెన్స్ అండ్ సుక్యూరిటీగార్డుల సంఘం ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ నగరంలో నాలుగువేలమంది వాచ్‌మెన్లుగా పనిచేస్తున్నారని, వీరంతా గ్రామాల్లో కూటిపనులులేక వ్యవసాయాలు చెయ్యలేక నగరానికి వలసలు వచ్చినవారేనన్నారు. వాచ్‌మెన్లందరికీ కనీసవేతనం, ఈఎస్ఐ, పిఎఫ్ వంటివఆ సౌకర్యాలను కల్గించాలన్నారు. పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు కూడా ఇప్పించా లన్నారు. జెఎన్ఎన్‌యూఆర్ఎం గృహాలు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. కెఆర్ఎం కాలనీలో సీతా ఎన్‌క్లేవ్ అపార్టుమెంటులో 13సంవత్సరాలుగా వాచ్ మెన్‌గా పనిచేస్తున్న కన్నారావును అపార్టుమెంట్ అధ్యక్షుడి కారు తుడవలేదని ఉద్యోగంనుంచి తొలగిం చడం దారుణమన్నారు. ప్రభుత్వజీఓ ప్రకారం కనీస వేతనం రూ.12500 కాగా కేవలం నాలుగువేలు, ఐదువేలు మాత్రమే ఇచ్చి వాచ్‌మెన్లను బానిసలుగా చూస్తున్నారని ఆవేధన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కె. చినబాబు, అడ్డూరి శంకర్రావు, కె సురేష్, డి వాసు, ఏ నాయుడు, దుర్గాప్రసాద్, దేముడు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాల కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : పెరియార్, అంబేద్కర్, లెనిన్ విగ్రహాలను కూల్చివేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పెరియార్ ఆశయ సాధణ సంఘం, భారత నాస్తిక సమాజం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి నిరసన చేపట్టారు. ఈ మేరకు నాయకులు మాట్లాడుతూ తమిళనాడు వెలూరు జిల్లా తిరుపత్తూరులో పెరియార్ విగ్రహాన్ని కూల్చి వేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. మహిళలు సమాన హక్కులు, సమాజానికి వ్యాదిగా పరిగణించిన మతం, కులం నిర్మూళన వంటి వాటిపై కృషి చేసిన మహానీ యుడని కొనియాడారు. అలాగే భారత రాజ్యంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఉత్తర ప్రదేశ్ మిరట్‌లో ద్వంసం చేశారన్నారు. త్రిపురలో ఎన్నికల ఫలితాలు వెలివడిన వెంటనే శ్రామిక వర్గాన్ని ప్రభావితం చేసిన మేధావి, విప్లవ కారుడు లెనిన్ విగ్రహాన్ని ద్వంసం చేయడం దారుణ మన్నారు. సంఘ సంస్కరణల విగ్రహాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.పి. సుబ్బరావు, పాల్తేటి పెంటారావు, పెరియార్ ఆశయ సాధన సంఘం కార్య దర్శి టి. శ్రీరామ మూర్తి, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు వై.నూక రాజు, జిల్లా అధ్యక్షుడు డి.విజ్ఞానంద్, శ్యామల, రఘురామ్, విజయ కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, అజయ్, రాంప్రభు, పీఓడబ్ల్యూ లక్ష్మి, ఐఎఫ్‌టీయూ వెంకటేశ్వర్లు, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ అధికారినంటూ బెదిరించి
45 వేలు అపహరణ..

ఎన్.ఏ.డీ (న్యూస్ లీడర్) : జీఎంసీ అధికారినంటూ బెదిరించి ఓ ఇంట్లో చొరబడి సుమారు 45 వేల రూపాయలు స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ శాంతినగర్ నేతాజీనగర్ లో ఓ వ్యక్తి ద్విచక్రవాహనం పై వచ్చి లాక్కొని వెళ్ళిపోయాడు. బాధితుని వివరాల ప్రకారము ఎన్ ఏ డి కొత్త రోడ్డు శివాలయంలో పురోహితం చేస్తున్న ఆకెళ్ల సూర్య ప్రకాశరావు అతను ఎప్పటివలే శివాలయం నుండి ఇంటికి చేరుకున్నాడు అయితే అప్పటికి ఓ ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి అదే వీధిలో అయన ఇంటి ముందు రెండు మూడు సార్లు చక్కర్లు కొడుతూ ఉన్నాడని ఆయన పేర్కొన్నారు అయితే ఒక్కసారిగా ఇంట్లోకి వచ్చి మీరు ఇల్లు అక్రమంగా ఏ నిబంధనలు లేకుండా ఇళ్లు కట్టారని కూల్చివేస్తామని హెచ్చరించాడు అయితే మీరు ఒక్కసారిగా రూ 2.50 లక్షలు ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశాడు.

అయితే అంత సొమ్ము నా దగ్గర లేదు అని శర్మ అనగా లేదు ఇప్పుడు డబ్బులు ఇవ్వకపోతే మీ ఇల్లు కూల్చి వేస్తామని హెచ్చరించి భయకంపితముగా మాట్లాడాడని పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న సొమ్మును భారత్ కారంగా 45 వేలు రూపాయలు లాక్కొని వెళ్లిపోయాడని ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారని ఆయన ఆవేదన వక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇటీవల స్నాచింగ్లు మరియు ఇళ్ల దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. క్రైం విభాగం పోలీసులు మాత్రమే ఏ విధమైన గస్తీ తిరగడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న ఎయిర్ పోర్ట్ జోన్ క్రైం విభాగం పోలీసులు దర్యాప్తు కేసు నమోదు చేశారు.

ఘనంగా బుల్లయ్యకళాశాల
వార్షిక క్రీడా సంబరాలు
అంతర్జాతీయ క్రీడాకారుడు గోపిరాజును సత్కరించిన అతిధులు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : నగరంలో లంకపల్ల బుల్లయ్య కళాశాల్లో వార్షిక క్రీడా సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యూత్ ఎఫైర్స్ చీఫ్ సెక్రటరీ ఎల్‌వి. సుబ్రహ్మణ్యం, ఆంధ్రవిశ్వ విద్యాలయం ఉపకులపతి జి. నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంట్‌లు, స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. అనంతరం బ్యాడ్మింటన్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చిన జి. గోపీరాజును అతిధులు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ వై. పోలిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ క్రీడాఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించడం పట్ల కళాశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. తద్వారానే తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా విజయాలు సాధిస్తున్నారని అన్నారు. గత సంవత్సరంలో ఇతర రాష్ట్రాల్లో యూనివర్శిటీలతో వివిధ రకాల క్రీడల్లో విజయకేతనం ఎగురవేసిన క్రీడాకారులకు మెమోంట్‌లు, సర్టిఫికేట్స్, స్పోర్ట్సుకిట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాడెంట్ జి. మధుకుమార్, డైరక్టర్ కె. సత్యనారాయణ, ఇంజనీరింగ్ (ఉమెన్) బుల్లయ్య కళాశాల ప్రిన్సిపాల్ డి. దీపక్ చౌదరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై. స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి నాడే కాళరాత్రి

(మొదటిపేజీ తరువాయి)

రాజమహేంద్రవరానికి చెందిన అమ్మాజీ దుర్గతో గురువారం రాత్రి పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకులో ఓ దేవాలయంలో వివాహం జరిగింది. అక్కడి నుంచి ఇన్నోవా వాహనంలో వర్ధన్నపేటకు వస్తుండగా కొణిజెర్ల సమీపంలో వీరి వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వరుడు రామకృష్ణ ప్రసాద్, వరుడి బంధువులు శరత్, శ్రీదేవి, పద్మలతో పాటు డ్రైవరు వేణు అక్కడికక్కడే మృతి చెందారు. పెండ్లి కుమార్తె దుర్గతో పాటు బంధువుల పిల్లలు రామన్, మహతి, కృష్‌కు గాయాలయ్యాయి. సంఘటనా స్థలాన్ని ఏసీపీ ప్రసన్నకుమార్, ఎస్సై సురేష్‌లు చేరుకుని విచారణ చేపడుతున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్.... సూపర్

(మొదటిపేజీ తరువాయి)

తారుమారు అయ్యే అవకాశం లేకపోలేదు. తాజా సమాచారం ప్రకారం శుక్రవారం ఉదయం 11.18 నిమషాలకు జీవీఎంసీ 106,51,115,23 పాయింట్స్‌తో ప్రజా భిప్రాయంలో ఆధిక్యం చాటిచెబుతోంది. ఇంకా గడువు పూర్తయ్యే నాటికి స్కోరింగ్ మరింత పెరిగే అవకాశం వుంది. తొలి నుంచి మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగానే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని తీసుకుంది. దేశంలో తొలివిడతగా స్మార్ట్ సిటీగా ఎంపికైన మహావిశాఖనగరం అదే ఊపుతో స్వచ్ఛతకు పెద్దపీట వేస్తూ ఇప్పటికే అనేక అవార్డులు సొంతం చేసుకుంది. అయితే గత ఏడాది దేశంలో మూడో స్థానం కైవసం చేసుకున్న విషయం విధితమే. అయితే ఇప్పుడు జీవీఎంసీ టార్గెట్ సెకండ్ ఆర్ ఫస్ట్‌పై గురు పెట్టింది. ఈ నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా స్వచ్ఛ కార్యక్రమాలను విస్తృతం చేస్తూ ప్రజా మద్దత్తును కూడగట్టుకుందనే చెప్పాలి. ప్రతి ఏటా పోటీకొచ్చే నగరాల సంఖ్య అధికం అవుతున్నప్పటికీ, అంచలంచెలుగా జీవీఎంసీ తమదైన శైలిలో పావులు కదుపుతూ ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకోవడం గమనార్హం. 2015-16 సంవత్సరంలో దేశంలో జీవీఎంసీ 205 స్థానం నుండి ఐదో స్థానంలో నిలిచింది. అప్పట్లో దేశ వ్యాప్తంగా కేవలం 75 నగరాలు మాత్రమే పోటీలో వున్నాయి.అయితే అనూహ్యరీతిలో ఏడాది వ్యవధిలో జీవీఎంసీ రూపు రేఖలు మారిపోయాయి. స్వచ్ఛ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ అవార్డుల దిశగా అడుగులు వేసింది. 2016-2017 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 500 నగరాలు పోటీపడగా అందులో గ్రేటర్ విశాఖ మూడో స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం. దీంతో దేశవ్యాప్తంగా జీవీఎంసీ ప్రశంసలు అందుకుంది. ఇదే స్ఫూర్తితో ప్రస్తుత ర్యాంకును పదిలం చేసుకుంటూనే, తొలి రెండు స్థానాలపై దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో ఈఏడాది అనేక స్వచ్ఛ కార్యక్రమాలను చేపట్టి లక్ష్యసాధనకు అహర్నిశలు కృషి చేసింది. స్వచ్ఛ సర్వేక్షణ్ -2018లో దేశవ్యాప్తంగా 4,041 నగరాలు పోటీ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ అంశాలను పరిశీలించి ర్యాంకులు ప్రకటించనున్నాయి. సిటిజన్ ఫీడ్‌బ్యాక్ ,శుద్ధి తొలగింపునకు 25 శాతం, సేకరణ, రవాణాకు 30 శాతం, పరిశుభ్రతకు 30 శాతం, బహిరంగ మల విసర్జనకు 30 శాతం, కెపాసిటీ బిల్డింగ్‌కు 5 శాతం, ఐఈసీకి 5 శాతం, విన్నూత్నరీతి, ఉత్తమ విధానాలకు 5 శాతం పోటీలో పరిగణలోనికి తీసుకోనున్నారు. ఇందులో మైనస్ మార్కులు కూడా వున్నాయి. అయితే ఆయా అంశాల్లో జీవీఎంసీ శతశాతం పూర్తిచేసుకుంది. ఈ నేపథ్యంలో ర్యాంకు కోసం దేశంలో ఇతర నగరాలకు గట్టిపోటీ ఇస్తోంది. మొత్తంగా 4 వేలు పాయింట్స్‌లో 2,600 పాయింట్‌లను జీవీఎంసీ ఇప్పటికే సాధించింది. అయితే మరో 1400 పాయింట్లు ప్రజాభిప్రాయ సేకరణలో అనుకూలంగా రావాలి. అయితే ప్రజాభిప్రాయంలో కూడా జీవీఎంసీ తమ సత్తా చాటుతోంది. ఓవరాల్‌గా ఏపీలో ప్రథమ స్థానం, దేశంలో మూడో స్థానంలో వున్నట్టు తాజా సమాచారం ప్రకారం తెలుస్తోంది.దీంతో గత ఏడాది జీవీఎంసీ సాధించిన ర్యాంకుకు ఢోకాలేదని తెలుస్తోంది. శనివారం సర్వే పూర్తయ్యే సమయానికి జీవీఎంసీ సెకండర్ లేదా ఫస్ట్ ర్యాంకుకు ఎంపికయ్యే అవకాశం కూడా లేకపోలేదని పలువురు పరిశీలికులు భావిస్తున్నారు. ఏది ఏమైనా జీవీఎంసీ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నెంబర్ 1గా నిలిచేందుకు అవకాశాలు ఎక్కువ వున్నాయన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

అంబాసిడర్లు కృషి భేష్

స్వచ్ఛసర్వేక్షణ్-2018లో ఉత్తమ ర్యాంకే లక్ష్యంగా అటు జీవీఎంసీ అధికార యంత్రాంగంతో పాటు నగరంలోని స్వచ్ఛభారత్ అంబాసిడర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక వైపు జీవీఎంసీ పెద్ద ఎత్తున స్వచ్ఛ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు వారి భాగస్వామ్యం పెంచే విధంగా అంబాసిడర్లు చేసిన కృషి అభినందనీయం. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు, పలు కార్యక్రమాలు ద్వారా ప్రజా భాగస్వామ్యాన్ని పెంచారు. ఈ మేరకు పలు అపార్ట్‌మెంట్ వాసులు, నివాసిత సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, విద్యార్థులు,యువతీ,యువకులు, పలు అసోసియేషన్‌లు ఇలా ఎవరికి వారే ముందకొచ్చి "స్వచ్ఛ" కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు ప్రజల్లో చక్కనైన అవగాహన కలిగించారు. ఈమేరకు ఇప్పుడు స్వచ్ఛసర్వేక్షణ్- 2018 సర్వేలో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వాములు కావడంతో తమ అభిప్రాయంలో జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చారనే చెప్పాలి. ఇందుకు ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో ప్రజాభిప్రాయం జీవీఎంసీకి మద్దత్తుగా రావడం గమనార్హం.

11 కేసుల్లో ఏ-1 నిందితుడిని
ఫాలో కావాలా?

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు తప్పుబట్టారు. జాతీయ రాజకీయాలను జగన్ దగ్గర తానిప్పుడు నేర్చుకోవాల్సిన అవసరం లేదని మండిపడ్డారు. టీడీపీ తీసుకున్న నిర్ణయంపై జాతీయ స్థాయిలో పలు పార్టీల అభిప్రాయాలను ఇప్పటికే అడిగి తెలుసుకున్నానని, ఎన్నో పార్టీలు మద్దతు పలికాయని వెల్లడించారు. పలు పార్టీలు టీడీపీకి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ప్రత్యేక హోదాను ప్రజలు తమ హక్కుగా భావిస్తున్నారని, ప్రజల ఆకాంక్షలను, హక్కులను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తేలేదని అన్నారు. మనమేమీ గొంతెమ్మ కోరికలను కోరడం లేదని, చట్టంలో ఉన్నవే అడుగుతున్నామని స్పష్టం చేశారు. నాలుగేళ్ల పాటు ఎదురుచూసినా ఫలితం రానందునే రాజీనామాలు చేశామని తెలిపారు. ప్రజల్లో ఉన్న సెంటిమెంట్‌ను కేంద్రం పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రయోజనాల కోసమే కేంద్రం నుంచి బయటకు వచ్చామని చెప్పారు. పార్లమెంట్ వేదికగా ఎంపీలు తమ నిరసనలను కొనసాగించాలని ఆదేశించారు.

కేంద్రం నుంచి నిధులు ఎలా రాబడదాం?

కేంద్ర మంత్రివర్గం నుంచి తెలుగుదేశం ఎంపీలు వైదొలిగినందున కేంద్ర సాయంతో రాష్ట్రంలో అమలయ్యే ప్రాజెక్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన ప్రత్యామ్నాయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలతో తన నివాసంలో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కళా వెంకట్రావుతో పాటు మంత్రులు లోకేశ్, యనమల, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్, కుటుంబ రావు తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన నిధులు.. రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చిస్తున్నారు. ప్రత్యేక హోదాపై కేంద్రంపై ఒత్తిడి పెంచుతూనే కేంద్ర నిధులు ఏ విధంగా రాబట్టుకోవాలనే కోణంలో ఈ సమావేశంలో కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఉపాధి హామీ వంటి పథకాల్లో బకాయిల కారణంగా పేద కూలీలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఉపాధి హామీ బకాయిలకు రాష్ట్ర నిధుల నుంచే చెల్లింపులు జరపాలని ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇదే తరహా ఇబ్బందులు మరిన్ని వస్తే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడుతుందంటూ ప్రభుత్వ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో సీఎం తాజా సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ సమావేశం తరువాత ఆయన టీడీపీ కోర్ కమిటీతో భేటీ కానున్నారు. ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ, కేంద్ర మంత్రుల రాజీనామా తరువాత, ఎన్డీయేలో భాగస్వామిగా కొనసాగుతామని ప్రకటించడంలో అర్థం లేదని, మంత్రుల రాజీనామా తరువాత ప్రభుత్వంతో కలిసుంటామని అంటే, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పలువురు నేతలు చంద్రబాబు ముందు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినట్టు సమాచారం. బీజేపీతో పొత్తు తెగదెంపుల దిశగా చంద్రబాబు కీలక నిర్ణయాన్ని తీసుకోవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ఇక మరణించాలనుకుంటే
ఓ అవకాశం

(మొదటిపేజీ తరువాయి)

తగ్గట్టుగా వారు తమ కోరికను తీర్చుకోవచ్చని స్పష్టం చేశారు. ఎప్పటికీ నయం కాని వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఈ లోకాన్ని త్వరగా విడిచి వెళ్లాలని భావించడం తప్పేమీ కాదని కూడా న్యాయమూర్తులు తమ తీర్పులో వెల్లడించడం గమనార్హం. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్‌మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. వైద్యంతో నయం కాని రోగాలతో బాధపడే రోగులకు ఆ బాధల నుంచి విముక్తి కల్పించేందుకు పరోక్ష కారుణ్య మరణాలను ప్రసాదించాలని కామన్ కాస్ అనే ఎన్జీవో సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. ఇందుకు సజీవ వీలునామాను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. సదరు రోగులు తమకు ఇవ్వాల్సిన చికిత్సపై ముందుగానే సూచనలు జారీ చేసే పత్రాన్ని సజీవ వీలునామాగా పేర్కొంటారు. ఈ పిటిషన్‌పై గతేడాది అక్టోబరు 11నే వాదనలు ముగించిన సుప్రీంకోర్టు తీర్పును వాయిదా వేసింది. తాజాగా శుక్రవారం దీనిపై తీర్పును వెల్లడించింది. అయితే కారుణ్య మరణాలను అమలుచేయడానికి కొన్ని మార్గదర్శకాలను తయారుచేసింది. సజీవ వీలునామాను పరిగణనలోకి తీసుకోవచ్చని అయితే అందుకు సదరు రోగుల కుటుంబసభ్యుల నుంచి అనుమతి ఉండాలని పేర్కొంది. వీరితో పాటు ఆ రోగి కోలుకోవడం సాధ్యం కాదని చెప్పిన వైద్యుల బృందం అనుమతి కూడా ఉండాలని సూచించింది. సజీవ వీలునామాను తీసుకుని రోగి కుటుంబసభ్యులు లేదా సన్నిహితులు హైకోర్టుకు వెళితే.. పరోక్ష కారుణ్యం అవసరమో లేదో నిర్ణయించేందుకు ఆ న్యాయస్థానం మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ సందర్భంగా జస్టిస్ దీపక్ మిశ్రా తీర్పును వెలువరిస్తూ.. అలాంటి రోగులకు గౌరవంగా చనిపోయే హక్కు ఉంటుందని పేర్కొన్నారు.

ఈశాన్య రాజకీయం

ఈశాన్యం గిరిజనులతో నిండిన రాష్ట్రం. ప్రధాన భూభాగంతో పోలిస్తే జాతి పరంగా, సాంస్కృతికంగా వైవిధ్యం కనిపిస్తుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన అవకాశవాద రాజకీయాల వల్ల అక్కడి ప్రజల మనోభావాలు దెబ్బ తిన్నాయి. కేంద్ర పాలకులు మొద్దుబారి ఉండటం వల్ల అక్కడి ప్రజల ఆకాంక్ష లను ఏమాత్రం పట్టించుకోలేదు. అనేక సమస్యలను సకాలంలో పరిష్కరించక మురగబెట్టడం వల్ల, సంక్షోభాలు తలెత్తి హింసాయుత ఉద్యమాలు, సాయుధ వేర్పాటువాద పోరాటాలు చెలరేగాయి. ఇప్పుడు కాంగ్రెస్ స్థానంలో వచ్చిన బీజేపీ కూడా అదే బాటలో నడువడం విషాదకరం. చాలాకాలం తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించాయి. త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ చురుకైన పాత్ర నిర్వ హించడమే ఈ ఆసక్తికి కారణం. త్రిపురలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న సీపీఎంను ఓడించి, అపూర్వమైన రీతిలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకోవడం విశేషమే. మొత్తం అరువై స్థానాలున్న అసెంబ్లీలో బీజేపీ 35 స్థానాలను, ఆదివాసీ పార్టీ అయిన మిత్రపక్షం ఐపీఎఫ్‌టీ ఎనిమిది స్థానాలను గెలుచుకున్నాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇది వామపక్షానికి, మత పార్టీకి మధ్య ముఖాముఖి జరిగిన పోరుగా కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. బీజేపీ నేతలు కూడా తాము సీపీ ఎంను మట్టి కరిపించిన ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు పార్టీలు నిజంగానే తమ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రచారం సాగిస్తే బాగానే ఉండేది.కానీ సిద్ధాంతాలు, విలువలకు తావు లేకుండా, రాజకీయ ఎత్తుగడలతో తలపడ్డాయి. ఈశాన్యంలో సాధించిన విజయాలతో బీజేపీ దేశవ్యాప్త పార్టీగా మారిందని కూడా ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ బలహీనపడిన చోట ఆ శూన్యాన్ని కొంతవరకు బీజేపీ భర్తీచేస్తున్న మాట నిజమే. అయితే బీజేపీకి ఉత్తరాదిన ఉన్న పునాది ఇతర ప్రాంతాల్లో ఇంకా ఏర్పడలేదు. రేపు కేంద్రంలో మరో బలమైన రాజకీయ పక్షం అవతరిస్తే, ఈశాన్య రాష్ట్రాల్లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అటువైపు మొగ్గడానికి ఎంతోకాలం పట్టదు.మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల తీరును గమనిస్తే, కాంగ్రెస్ పోరాడే సత్తా కోల్పోయిందనే ది స్పష్టమవుతున్నది. కాంగ్రెస్ బలహీనపడే కొద్దీ బీజేపీ బలపడుతున్నది. త్రిపురలో కాంగ్రెస్ 2013 లో 36.54 శాతం ఓట్లు తెచ్చుకున్నది. కానీ ఈ ఎన్నికల్లో ఒక్కసారిగా 1.8 శాతానికి పడిపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ 43 శాతం ఓట్లు తెచ్చుకుంటే, మిత్రపక్షం ఐపీఎఫ్‌టీ 7.5 శాతం ఓట్లు పొందింది. ఇంతకాలం సీపీఎంను ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం ఆసక్తి చూపలేదని స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ నాయకత్వంపై మమతాబెనర్జీ కూడా ఇటువంటి ఆరో పణలే చేసేవారు. నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలను బీజేపీ తమవైపు తిప్పుకున్నది. వీరికి సీపీఎం కార్యకర్తల దాడులను తిప్పికొట్టడానికి కావలసిన గుండె ధైర్యాన్ని బీజేపీ నాయకత్వం అందించింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా తమవైపు చేసే క్రమంలో బీజేపీ ధనబలాన్ని ప్రయోగించిందనే ఆరోపణ లున్నాయి. నాగాలాండ్ ఎన్నికల విషయానికి వస్తే, ఇక్కడ కాంగ్రెస్ బలమైన శక్తి కాదు. కానీ 2013 ఎన్నికల్లో యాభై అరు స్థానాలకు పోటీ చేసి ఎనిమిది మాత్రమే గెలుచుకున్నది. కానీ 24.89 శాతం ఓట్లు తెచ్చుకున్నది. కానీ ఈ మాత్రం బలా న్ని కాపాడుకోలేకపోయింది. కనీసం ప్రచారానికి కూడా ఎవరూ రాలేదని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. మేఘాలయలో పార్టీ బలంగానే ఉన్నప్పటికీ, అధికారానికి చేరువగా వచ్చి కూడా అందుకోలేకపోయింది. అధిష్టానం ఎన్నికల ముందు నుంచే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే, స్థాని క పార్టీలతో కలిసి అధికారం చేపట్టగలిగి ఉండేది. రెండే రెండు సీట్లు గెలుచుకున్న బీజేపీ 21 సీట్లున్న కాంగ్రెస్‌ను అధికారం చేపట్టకుండా అడ్డుకోగలిగింది. ఈశాన్యం గిరిజనులతో నిండిన రాష్ట్రం. ప్రధాన భూభాగంతో పోలిస్తే జాతిప రంగా, సాంస్కృతికంగా వైవిధ్యం కనిపిస్తుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన అవకాశవాద రాజకీయాల వల్ల అక్కడి ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. కేంద్ర పాలకులు మొద్దుబారి ఉండటం వల్ల అక్కడి ప్రజల ఆకాంక్షలను ఏమాత్రం పట్టించుకోలేదు. అనేక సమస్యలను సకాలంలో పరిష్క రించక మురగబెట్టడం వల్ల, సంక్షోభాలు తలెత్తి హింసాయుత ఉద్యమాలు, సాయుధ వేర్పాటువాద పోరాటాలు చెలరేగాయి. ఇప్పుడు కాంగ్రెస్ స్థానంలో వచ్చిన బీజేపీ కూడా అదే బాటలో నడువడం విషాదకరం. నాగాలాండ్‌లో బీజేపీ ఇటీవలివరకు నాగాలాండ్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ)తో అధికారం పంచుకున్నది. కానీ ఎన్నికల ముందు తెరచాటు మంతనాలు జరిపి, ఎన్‌డీపీపీతో పొత్తు పెట్టుకున్నది. కేంద్రంలో ఇప్పటికీ ఎన్‌పీపీ మిత్రపక్షంగానే ఉన్నది. మణిపూర్‌లో కూడా ఈ పార్టీ మద్దతు తీసుకుంటున్నది. గిరిజన పార్టీల బలహీనతను ఆసరాగా చేసుకొ ని ఇష్టారీతిన పొత్తులు పెట్టుకోవడం, తిరస్కరించడం వల్ల రాజకీయ విలువలు నశించి, ఆ ప్రభావం సమాజం పడుతుంది. విలువలు లేని రాజకీ యాలు ఈశాన్య రాష్ట్రాలను సంక్షోభంలోకి నెట్టవచ్చు. త్రిపురలో సీపీఎం బెంగాలీల ప్రాతినిధ్య పార్టీ. బెంగాలీల ఆధిపత్యం వల్ల ఆదివాసీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటికే తమ ప్రాంతంలో అల్పసంఖ్యాకులుగా మారామని వారు ఆవేదన చెందుతున్నారు. గిరిజన మండలి భూభాగాన్ని రాష్ట్రంగా ప్రకటించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో గిరిజనులు బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. వీరికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడమో, వారి అస్తిత్వాన్ని కాపాడటానికి ఆమోదయోగ్య పరిష్కారం చూపడమో తప్పనిసరి. మిత్రపక్షమైన ఐపీఎఫ్‌టీతో సత్వరం చర్చలు జరుపడం మంచిది. నాగాలాండ్ కూడా ఇంకా చల్లబడలేదు.


వచ్చే ఎన్నికల్లో అవినీతే ప్రధానాంశం!

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత పి.చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరం అరెస్ట్‌తో జాతీయ స్థాయిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడె క్కాయి. లండన్ నుంచి చెన్నైకు చేరుకున్న కార్తీని మనీ లాండరింగ్ కేసులో ఎయిర్‌పోర్ట్‌లోనే సిబిఐ అధికారులు హడావుడిగా అరెస్టు చేయడంతో- అవినీతి పట్ల తాము కఠినంగా ఉన్నామన్న సందేశాన్ని ప్రజలకు ఇవ్వడానికి మోదీ ప్రభుత్వం యత్నించినట్లు స్పష్టమవుతోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరు కావాల్సి ఉండగా ఒకరోజు ముందు కార్తీని అరెస్ట్ చేయడం ద్వారా రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం ఆత్రుతతో ఉన్నట్లు భావించాల్సి ఉంది. ఇప్పటికే ఈడీతో పాటు సిబిఐ పలుమార్లు కార్తీని విచారించడం, ఆయన విదేశీ ప్రయాణాలు చేయకుండా 'లుక్ అవుట్' నోటీసులు జారీ చేయడం గత చరిత్ర. గత నవంబర్‌లో తన కుమార్తెను కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో చేర్పించేందుకు కార్తీకి సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. అవినీతి, నల్లధనంపై రాజీలేని పోరాటం జరుపుతానని, నిజాయితీతో కూడిన పాలన అందిస్తానని వాగ్దానం చేసి 2014 ఎన్నికల్లో మోదీ అధికారంలోకి వచ్చారు. కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నా అవినీతి వదలడం లేదనే సంకేతం ఇచ్చే ప్రయత్నం చేయడం మినహా గత మూడున్నరేళ్లలో ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని విమర్శలున్నాయి. గత పదిరోజుల్లోనే రూ.30 వేల కోట్ల విలువకు పైబడిన కుంభకోణాలు బయటపడినా కేంద్రం నోరు మెదపడమే లేదు. ఈ కుంభకోణాలకు పాల్పడిన వారు విదేశాలకు చెక్కేసినా ప్రభుత్వం నిస్సహాయంగా ఉంటోంది. సిబిఐ విచారణకు సహకరిస్తున్న కార్తీని దేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఎయిర్‌పోర్ట్‌లోనే అరెస్ట్ చేయడం సహజంగానే రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. వరుసగా బ్యాంకింగ్ కుంభకోణాలు వెలుగులోకి రావడం, రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం నేపథ్యంలో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. దీంతో అవినీతి అంశం తిరిగి దేశంలో ప్రధాన చర్చనీయాంశమైంది. ఒక విధంగా తమ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించడం కోసం ఈ అరెస్ట్ జరిగినదని అనుమానాలకు సైతం ప్రభుత్వం ఆస్కారం కల్పిస్తున్నదని చెప్పక తప్పదు. చట్టానికి ఎవరూ అతీతులు కాదనే విషయాన్ని కార్తీ అరెస్ట్ స్పష్టం చేస్తోందని ఈ చర్చను సమర్థించుకొనేందుకు బీజేపీ యత్నిస్తోంది. మిగిలిన ఆరోపణల విషయంలో అంత పారదర్శకంగా, క్రియాశీలకంగా ప్రభుత్వం వ్యవహరించకపోవడం ప్రజల దృష్టిని ఆకట్టుకొనక మానదు. బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా కుమారిడిపై వచ్చిన ఆరోపణల విషయంలో గాని, అమిత్ షాను సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసు నుంచి తప్పించిన అంశంలో గాని, ఈ కేసు నుండి అమిత్‌షాను తప్పించడానికి నిరాకరించిన సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి లోయ అనుమానాస్పద మృతిపై గాని కనీస విచారణకు ముందుకు రాకపోవడంతో అవినీతి మరకలు మోదీ సర్కారుకు అంటుకొనక తప్పడం లేదు. పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ కుంభకోణానికి పాల్పడిన 'డైమండ్ కింగ్' నీరవ్ మోదీ తాను విచారణకు భారత్ వచ్చే ప్రసక్తి లేదని సిబిఐకి ధైర్యంగా చెప్పగలగడం, తాను ప్రస్తుతం ఎక్కడ ఉన్నానో కూడా దర్యాప్తు ఏజెన్సీలకు అంతుబట్టకుండా చేయడం గమనిస్తే ఎవరి అండదండలు లేకుండా ఇంతగా బరితెగించే ప్రయత్నం చేయరని భావించవలసి వస్తున్నది. విజయ్ మాల్యా సైతం ఇంతగా బరితెగించి వాదనలు చేయడం లేదు, ఇంత తలపొగరుగా వ్యవహరించటం లేదు. ఇలాంటి సంఘటనలు సహజంగానే మోదీ ప్రభుత్వానికి మచ్చలు తెస్తున్నాయి. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బోఫోర్స్ తుపాకుల కొనుగోలుపై వచ్చిన అవినీతి ఆరోపణలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుదిపి వేసాయి. 1989 ఎన్నికలలో బోఫోర్స్



కుంభకోణం కారణంగానే కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం తెలిసిందే. పి.వి. నరసింహారావు సైతం చారిత్రాత్మకమైన ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రజల జీవితాలలో నూతన వెలుగులను రగిలింప చేసినా, ఆయన పాలనలో జరిగిన పలు అవినీతి కుంభకోణాల వల్లే 1996లో కాంగ్రెస్ ఓటమి చెందవలసి వచ్చింది. 2009 ఎన్నికల్లో మన్మోహన్ సింగ్ పరిపాలనకు సానుకూలంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. బహుశా జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత ప్రభుత్వ పనితీరును బట్టి ప్రజలు ఓట్లు వేసిన ఏకైక సందర్భం ఇదేనని చెప్పవచ్చు. అయితే, ఆ తరువాత వరుసగా వెలుగులోకి వచ్చిన అవినీతి కుంభకోణాల కారణంగా యుపిఏ ప్రభుత్వ పాలన మసకబారి 2014లో అధికారం కోల్పోయింది. అవినీతికి ఆస్కారం లేని 'అచ్ఛాదిన్' (మంచిరోజు) తీసుకొస్తానని భరోసా ఇవ్వడం ద్వారా గత సార్వత్రిక ఎన్నికల్లో బీజెపి అనూహ్యమైన విజయం సాధించడాన్ని మనమంతా చూసాము. ప్రధాని పదవిని చేపట్టాక మోదీ అనేక వినూత్న పథకాలు తీసుకొచ్చి, ప్రజలను ఆకట్టుకొనే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. ఆ తరువాత పలు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో- అభివృద్ధి అజెండాతో, తన పాలనను చూసి ఓట్లు వేయమని మోదీ ప్రజలను కోరుతూ వచ్చారు. కానీ- గుజరాత్ ఎన్నికల నుండి త్వరలో ఎన్నికలు జరగబోతున్న కర్ణాటకలో సహితం 'అభివృద్ధి అజెండా'ను బీజెపి ముందుకు తీసుకు వెళ్లడం లేదు. పుష్కరకాలం పాటు గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ సాధించారని చెబుతున్న అద్భుత ఫలితాలనే 'గుజరాత్ మోడల్' పేరుతో దేశం అంతా విశేష ప్రచారం కల్పించారు. ఇప్పుడు అటువంటి ధీమా బీజేపీ నాయకత్వంలో కనిపించడం లేదు. 2002 గుజరాత్ మత కలహాల అనంతరం 'హిందూ హృదయ సామ్రాట్'గా ప్రఖ్యాతి వహించిన మోదీ తనను తాను 'అభివృద్ధికి నమూనా'గా మలచు కోవడానికి విశేష ప్రయత్నం చేసారు. తనపై 'హిందుత్వ ముద్ర' చెరిపి వేసుకొనే ప్రయత్నం చేశారు. అటువంటి ప్రయత్నాలే ఆయనకు 2014 ఎన్నికలలో విశేషంగా ఉపకరించాయి. మోదీ పట్ల ప్రజలలో ఎన్నో ఆశలను రగిలింప చేశాయి. ఆయనను అభివృద్ధికి నమూనాగా ప్రజలు చూడడం ప్రారంభించారు. సుమారు గత నాలుగేళ్ల పాలనలో ఆయన మాటలు కార్యరూపం దాల్చక పోవడం, ఉపాధి అవకాశాలు మెరుగు పడకపోవడం, వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకు పోవడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఖాయిలా పడటం, నల్లధనం- అవినీతి నిర్మూలన నినాదంగానే మిగిలి పోవడంతో నేడు 'మోదీ మోడల్' అంతగా పనిచేయడం లేదు. అందుకనే పలు రాష్ట్రాల్లో మోదీ కన్నా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేయాలనీ బీజెపి కార్యకర్తలు డిమాండ్ చేయడం కనిపిస్తున్నది. మోదీ ప్రభుత్వానికి ప్రజానీకంలో ఆదరణ పెద్దఎత్తున తగ్గుతోందని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ (సిసిడిఎస్) అధ్యయనం వెల్లడించడం బిజెపి నాయకత్వానికి ఆందోళన కలిగిస్తున్నది. ఈ సంస్థకు చెందిన లోకనీతి రీసెర్చ్ ప్రోగ్రామ్‌కు చెందిన కొందరు పరిశోధకులు ఒక మీడియా సంస్థ సహకారంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. సిఎస్‌డిఎస్ అధ్యయనం ప్రకారం 2014లో యుపిఏ-2 ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కంటే మోదీ సర్కారుపై ప్రజల అసంతృప్తి ఎక్కువగా ఉంది. నోట్ల రద్దు, జిఎస్‌టి తదితర అంశాలు ఈ ప్రభుత్వం పట్ల ప్రజలలో నైరాశ్యం నెలకొనడానికి దారితీస్తున్నాయి.

బుద్ధుడు సందేశాలు



మహిళ కార్యాధ్యక్షురాలు

మహిళా కార్యాధ్యక్షురాలు ప్రజాపతి ఈ కొత్త భిక్షువుల పట్ల తానెలా వ్యవహరించాలో చెప్ప వలసిందని అడిగింది. దానికి బుద్ధుడిలా చెప్పాడు. "వారి కవసరమైనవి, అన్నవస్త్రాలు, గృహస్థులిస్తే ఉభయ వర్గాల వారు స్వీక రించవచ్చు. వారిలో ఒకరు అధికులు మరొ కరు అధములు అనే భేద భావం చూపవద్దు. అందరినీ సమానంగా చూడాలి."
పూజ్యుడైన ఉపాలి బుద్ధుని సమీపించి సం ఘంలో శాంతిని, సామరస్యాన్ని నెలకొల్ప డాన్ని గురించి ప్రశ్నించాడు. "స్వామీ! సం ఘంలో ఇంక వివాదాలు తల ఎత్తకుండా ఉండడం కోసం, తగువు ఎందుకు, ఎలా వచ్చిందో అని విచారణ చేయకుండా, వివాదం సమసిపోయింది, సామరస్యంగా ఉండండి అని సంఘం వైపు నుంచి ప్రకటన చేస్తే బాగుంటుందా?" బుద్ధుడు ఇలా సమాధానమిచ్చాడు. "వివాదాన్ని గురించి విచారణ చేయకుండా ఒప్పందం కుదిరిందని ప్రకటన చేస్తే అది చట్ట సమ్మతం కాదు. సరియైన పద్ధతి కాదు. సామరస్య సాధన రెండు విధాలు. ఒకటి నోటి మాట ద్వారా, రెండవది హృదయపూర్వకంగానూ, నోటి మాటద్వారానూ తెలిపేది. తగువును గురించి తగు విచారణ చేయకుండా సామరస్యం ఏర్పడినట్లు సంఘం ప్రకటిస్తే అది కేవలం నోటి మాటకే పరిమితం అవుతుంది. అలా కాకుండా వివాదాన్ని మూలముట్టుగా విచారణ చేసి సామరస్య ప్రకటన చేస్తే, శాంతి ఒప్పందం హృదయ పూర్వకమైనది, కేవలం వాక్కుకు పరిమితమైనది కాదనే భావం కలుగుతుంది. అలా హృదయ పూర్వకంగాను, వాగ్రూపంలోను సంధి కుదిరినప్పుడే అది సరియైనది, చట్టసమ్మతమైనదీ అవుతుంది." ఈ సందర్భంగా బుద్ధుడు దీర్ఘాయువు అనే రాజకుమారుడి కథ భిక్షువులకు చెప్పాడు. పూర్వకాలంలో కాశీని బ్రహ్మదత్తుడనే రాజు పాలించేవాడు. బలవంతుడైన బ్రహ్మదత్తుడు పొరుగునే ఉన్న కోసల రాజ్యంపై కన్ను వేశాడు. అది చిన్న రాజ్యం. దాన్ని పాలించే దీర్ఘతి తన పరాక్రమం ముందు నిలవలేడు, అని భావించి కోసలపై దండెత్తాడు. బ్రహ్మ దత్తుని సేనలను ఎదిరించే శక్తిలేక దీర్ఘతి రాజు రాజ్యాన్ని వదిలి పారిపోయాడు. బ్రతికి ఉంటే బలుసాకైనా తిని బ్రతకవచ్చు అని దేశం విడిచిన రాజు ఆయా ప్రదేశాలు తిరిగి, చివరికి వారణాసి చేరాడు. పట్టణానికి వెలు పల ఒక కుమ్మరివాని ఇంట్లో, భార్యతో కలిసి జీవించసాగాడు. కొంత కాలానికి రాణికి కొడుకు పుట్టాడు. అతనికి దీర్ఘాయువు అని పేరు పెట్టారు. దీర్ఘాయువు పెరిగి పెద్దవాడయ్యాడు. తండ్రి అయిన దీర్ఘతికి ఒక భయం పట్టుకొంది.

దిన ఫలాలు

శనివారం -10-3-2018

మేషం: పుణ్యక్షేత్ర సందర్శనలకు సన్నాహాలు సాగిస్తారు. రుణ యత్నాలు ఫలిస్తాయి. ఆత్మీయులకు కానుకలు చదివించు కుంటారు. సన్నిహితుల నుంచి మొహమ్మాటాలు ఎదురవుతాయి.

వృషభం: ప్రముఖుల కలయిక వల్ల అనుకూలించినా ప్రయోజనం ఉండదు. పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. చుట్టుపక్కలవారి నుంచి ఆహ్వానం అందుతుంది.

మిథునం: వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. మీ చతు రోక్తులు అందరినీ ఆకట్టుకుంటాయి. పట్టుదలతో శ్రమించి పనులు పూర్తి చేస్తారు. ఖర్చులు అధికం.

కర్కాటకం: విదేశీయానం కోసం చేసే యత్నాలు ఫలిస్తాయి. ఖర్చులు అధికమైనా సంతృప్తి, ప్రయోజనం పొందుతారు. స్త్రీల ఆరోగ్యం కుదుటపడటంతో వారిలో కొత్త ఉత్సాహం చోటు చేసుకుంటుంది.

సింహం: దంపతుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. అధికారుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సంప్ర దింపులు, ఒప్పందాలు ఒక కొలిక్కి వస్తాయి.

కన్య: వృత్తిపరంగా ప్రజాసంబంధాలు విస్తరిస్తాయి. బంధు వులకు ముఖ్యమైన సమాచారం అందిస్తారు. అధికారులు, సహోద్యోగుల ప్రశంసలు లభిస్తాయి.

తుల: కుటుంబ సభ్యులకు మీపై మరింత అభిమానం కలు గుతుంది. ముఖ్యమైన వ్యవహారాలు మీ చేతులమీదుగానే సాగుతాయి. ఒక శుభకార్యానికి మీ రాక బంధువులకు సంతోషం కలిగిస్తుంది.

వృశ్చికం: కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు అధికంగా ఉంటాయి. పనులు సాగక విసుగుచెందుతారు. పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్త.

ధనస్సు: గృహోపకరణాలు, విలాసవస్తువులు అమర్చు కుంటారు. మీ కష్టానికి నేడు ప్రతిఫలం లభిస్తుంది. పనులు అసం పూర్తిగా వదిలేయవలసి వస్తుంది.

మకరం: ప్రముఖులతో పరిచయాలేర్పడతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. రోజూవారీ ఖర్చులే ఉంటాయి. మీ శ్రీమతితో కొత్త విషయాలు చర్చిస్తారు.

కుంభం: రావలసిన ఆదాయం పై దృష్టిసారిస్తారు. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. ఉద్యోగస్తులు ఒత్తిడి, శ్రమాధిక్యత ఎదుర్కుంటారు.

మీనం: మీ యత్నాలకు సన్నిహితుల తోడ్పాటు లభిస్తుంది. ధనవ్యయం, విరాళాలిచ్చే విషయంలో మెలకువ వహించండి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి కాకపోవటంతో ఒకింత నిరుత్సాహానికి గురవుతారు.

ఆరోగ్యం

ప్రోటీన్లు, విటమిన్స్, మినరల్స్ వంటి పోషక విలువలు అధికంగా ఉండే ఆహారం మొలకెత్తిన గింజలు. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బయట నుంచి కొనుక్కోవడమే కాకుండా వీటిని మన ఇండ్లలోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. కొన్ని రోజుల పాటు నిల్వ ఉంచుకోవచ్చు. విడి విడిగా కేవలం ఒకే రకానికి చెందిన మొలకలు తీసుకోవడం కంటే రెండు, మూడు రకాల గింజలను రోజూ మొలకెత్తించి తీసుకుంటే కావల్సినన్ని పోషకాలు లభిస్తాయని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. మరి ఏయే మొలకెత్తిన గింజలతో ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందామా..!

పెసలు: మొలకెత్తిన పెసలలో విటమిన్ ఎ, సిలు, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల పెసర్లతో 105 కిలోక్యాలరీల శక్తి, 0.38 కొవ్వు పదా ర్థాలు, 7.02 ప్రోటీన్లు, 7.7 గ్రాముల పీచు పదార్థాలు లభిస్తాయి. ప్రోటీన్లు అధికంగా ఉండడంతో చురుకు దనం, మానసిక శక్తి పెరుగుతుంది. పాస్ఫరస్ తగి నంత లభించడం వల్ల ఎముకలు, దంతాలు ఆరో గ్యంగా ఉంటాయి. పీచు పుష్కలంగా ఉండడంతో రక్తంలోని కొవ్వు కరిగిపోతుంది. జీర్ణ సమస్యలు పోతాయి.

శనగలు: వంద గ్రాముల శనగల్లో 115 క్యాలరీల శక్తి, 7.2 గ్రాముల ప్రోటీన్లు, 16.1 గ్రాముల కార్బో హైడ్రేట్లు, 2.9 గ్రాముల కొవ్వు పదార్థాలు, ఫైబర్



మొలకెత్తిన గింజలతో లాభాలు

ఉంటాయి. ఫైబర్ వల్ల రక్తంలో హానికరమైన కొవ్వు తగ్గుతుంది. అధిక మోతాదులో ప్రోటీన్లు లభిస్తాయి. దీంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ పెరుగుతుంది. వీటిలోని ప్రత్యేక పదార్థాలు నిద్ర రావడానికి తోడ్పడుతాయి. ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతి రోజూ ఒక కప్పు మొలకెత్తిన శనగలు తీసుకోవచ్చు.

రాగులు: రాగుల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయి. ప్రోటీన్లు, క్యాల్షియం, ఐరన్‌లు సమృద్ధిగా ఉంటాయి. 100 గ్రాముల రాగి మొలకల్లో 7.3 గ్రాముల ప్రోటీన్లు, 1.3 గ్రాముల కొవ్వు పదార్థాలు, 3.44 గ్రాముల కాల్షియం, 3.6 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటితో 328 కిలోక్యాలరీల శక్తి లభిస్తుంది. ఎముకలకు బలాన్నిస్తాయి.

చరిత్రలో మార్చి 10



భారత కేంద్ర పారిశ్రామిక భద్రతా దళ దినోత్సవం.

1876 : టెలిఫోనును కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్ దానిని మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలోని వాట్సన్‌తో మాట్లాడాడు.

1896 : ప్రముఖ రంగస్థల నటుడు నిడుముక్కల సుబ్బారావు జననం.

1913 : బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఒక ఆఫ్రో అమెరికన్ హారియట్ టబ్‌మన్ మరణం.

1928 : పాతకాలపు తెలుగు సినిమా గాయనీమణి స్వర్ణలత జననం.

1932 : ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త ఉడుపి రామచంద్రరావు జననం.

1985 : భారత్ పాకిస్తాన్‌ను ఓడించి ప్రపంచ క్రికెట్ చాంపియన్ ట్రోఫీ గెలిచింది.

1997 : పాతకాలపు తెలుగు సినిమా గాయనీమణి స్వర్ణలత మరణం.

స్వర్ణలత అసలు పేరు మహాలక్ష్మి. ఈమె కర్నూలు జిల్లా, చాగలమర్రి గ్రామంలో 1928 సంవత్సరంలో మార్చి 10 తేదీన జన్మించింది. చిన్నతనంలో ఎనిమిదేళ్లపాటు క్షుణ్ణంగా సంగీతం నేర్చుకుంది. నాట్యం కూడా అభ్యసించింది. పౌరాణిక నాటకాల్లో పద్యాలు చదువుతూ నటించింది. గాత్రకచేరీలు చేసింది. తొలిసారిగా మాయా రంభ (1950) సినిమా కోసం కస్తూరి శివరావు కలిసి 'రాత్రీ పగలనక...' అనే పాటద్వారా తెలుగు సినిమారంగంలోకి ప్రవేశించింది. కాశీకి పోయాను రామా హరీ, ఓ కొంటె బావగారూ అప్పుచేసి పప్పుకూడు (1959), అంచెలంచెలు లేని మోక్షము శ్రీకృష్ణార్జున యుద్ధం (1963), తడికో తడికో అత్తా ఒకింటి కోడలే (1958) వంటి పాటలు పాడారు. ఈమె భర్త పేరు డా. అవరాథ్. వీరికి 1956 లో వివాహమైనది. వీరికి 9 మంది పిల్లలు: 6 కొడుకులు మరియు 3 కూతుర్లు. ఒక కొడుకు సినీ నటుడు ఆనంద్‌రాజ్. నలుగురు కొడుకులు అమెరికాలో డాక్టర్లుగా స్థిరపడ్డారు. ఇంకొక కొడుకు డాన్సర్ నటరాజ్ (ఇప్పుడు అనిల్‌రాజ్). ఒక కూతురు అమెరికాలో డాక్టరు. ఇంకొక కూతురు స్వర్ణలత కూడా గాయని. భారతీయుడులో మాయామశ్చీంద్రా, ప్రేమికుడు లో ముక్కాల ముక్కాబులా, కలిసుందాం రా లో నచ్చావే పాలపిట్ట, చూడాలని వుంది లో రామ్మాచిలకమ్మా మొదలైన పాటలు పాడారు. ఈమె 1997 సంవత్సరంలో మార్చి 10 తేదీన దోపిడీ దొంగలచే హత్య చేయబడ్డారు.

శ్రీవేంకటేశ్వర వైభవము

బ్రహ్మోత్సవము

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడై (తిరుమల) శ్రీ శేష పర్వతమునందు భక్త జన కామి తార్థప్రదుడై అర్చావతారమున వేంచే సి యున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రతి సంవత్సరము కన్యామాసము నందు (ఆశ్వీయుజ మాసమునందు) శుక్లపక్షమున శ్రవణ నక్షత్రము నందు అవభృథమును (చక్రస్నాన మును) సంకల్పించి తొమ్మిది దినములు ముందుగా ధ్వజారోహణము చేయబడును. అందుకు పూర్వదినమున అంకురార్పణము చేయబడును. ఈ దినమున సాయం కాలము శ్రీ విష్వక్సేను లవారికి (సేనాధి పతివారికి) చతుర్వీథుల ఉత్సవము చేయ బడును. మృద్గ్రహణము కూడా జరుగును. దేవాలయ మునకు వేంచేసిన తరువాత యాగశాలయందు అంకురార్ప ణము జరుగును. తరువాత తొమ్మిది దినములలో మొదటి దినము సాయంకాలము ధ్వజారోహణము జరిగి ప్రతిదినము ఉదయము రాత్రి ఆయా నిర్ణీత వాహనములతో శ్రీ స్వామివారికి ఉత్సవ ములు జరుగును. ఇదియే బ్రహ్మోత్స వము, విశేష మేమన - మూడు సంవత్సరములకొక పర్యా యము అధిక మాసము వచ్చినప్పుడు రెండు ఉత్సవములు జరుగును. మొదటి ఉత్సవము మామూలు బ్రహ్మో త్సవము ప్రకారము జరుగును. రెండవ నవరాత్రి ఉత్సవములయందు ధ్వజారోహణము, రథము ధ్వజావరోహణములేకనే జరు గును. నవరాత్రి ఉత్సవములయందు ప్రతిదినము పగలు రాత్రి రంగమండప మునందున్న పెద్దశేషవాహన ము పై శ్రీ మలయప్ప స్వామివారిని ఉభయనాంచార్లను ఉత్సవానంత రము వేంచేపుచేసి ఆస్థానము జరుగును. భవిష్యోత్తర పురా ణము శ్రీస్వామివారి బ్రహ్మోత్సవమును గూర్చి ఇట్లు చెప్పు చున్నది. బ్రహ్మదేవుడు ఉత్సవ వున కు ఆహూతులైన మహరలతోటి, మహారాజులతో, భక్త జన కోటితో, చతు రంగబలములతో నిబిడీకృతమైన శ్రీ వేంకటాద్రియందు కన్యా మాసమున ప్రతిపద్దినమునందు శ్రీ వైఖానసులచేఁ బ్ర హ్మోత్సవమునకు అంకురార్పణము చేయించి ద్వితీయ దినమునందు రత్నమయమగు నరయానమున ఉత్సవ శ్రీనివాసస్వామివారిని వేంచేపు చేయించి చైత్య ప్రదక్షిణము కావించి ధ్వజారోహణము నిర్వర్తించెను. (తిరుమల)



శేషాద్రియందు అర్చావతార వున వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ప్రతి సంవత్సరము కన్యామాసము నందుగాని, ఆశ్వయుజమాసమున నవరాత్రులు యందుగాని జరుగు బ్రహ్మోత్సవము నందు ప్రతిదినము రాత్రులయందు వాహనోత్సవము జరుగుటకు ముందుగా శ్రీవారి ఆల యమునకు ముందుగల తూర్పు వీథిలోని డోలా మండపము నందు, సువర్ణ రత్నాభరణకౌశేయాదివిభూ షితులై పుష్పవ లాలంకృతులైన ఉత్సవ శ్రీనివాసమూర్తి యగు శ్రీ మలయ ప్పస్వామివారు దివ్యాలంకార విభూషితులగు పట్టపుహిష లతో కూడుకుని, ప్రాగ్దక్షిణ వీథుల యందున. సోపానము లయందును ఉండి వేలాది యాత్రికభక్తజనులు బంధు మిత్ర కళత్రాదులతో నిర్నివేషులై ఆనంద పరిపూర్ణులై తదేక దృష్టితో సేవించుచుండ డోలా విహారము చేయుదురు. ఇది డోలోత్సవము (ఊంజలి సేవ) లీలా రసాస్వాదన లోలుపు లైన పట్టమహిషులతో కూడుకొనిన శ్రీ స్వామివారి ముఖో ల్లాసార్థము చేయు నీ డోలోత్సవము (ఉయ్యాల సేవ) దిదృక్షు వులగు భక్త జన సముదాయములకు ఆనందాతిరేక వును, భక్తి పరాకాష్ఠను, శ్రద్ధాతిశయమును, వాంచితార్థ సిద్ధిని కలుగచేయునని శాస్త్రములు చెప్పుచున్నవి.

విజయదశమీ పార్వేట ఉత్సవము

అఖిల బ్రహ్మాండచక్రవర్తియగు తిరుమలయందు వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారికి ప్రతి సంవత్సర వు విజయదశమీ దినమునందు పార్వేట (పారువేట) ఉత్సవము జరుగును. శ్రీస్వామివారికి ప్రాతఃకాలారాధనము, మాధ్యా హ్నికారాధనము పూర్తి అయిన పిమ్మట, శ్రీమలయ ప్పస్వామివారు తిరుచ్చియందు వేంచే సెదరు. శ్రీవారికి విశేషాభరణముల చేతను విశేషదుకూలముల తోను, పుష్పసరములతోను అలంకారము జరిగి హారతి జరుగును. వెంటనే నేరుగా పరివారముతో తాళ్ళపాకవారి పార్వేట మండపమునకు వేంచేయుదురు. అచ్చట శ్రీస్వామివారికి ఆరాధనము తలియలు నివేదనము జరుగును. పిమ్మట తాళ్ళపాకంవారి హారతి జరిగి తాళ్ళపాకం వారికి మర్యాదలు జరుగును. పిమ్మట శ్రీవారికి ఆరగింపు జరిగి ప్రసాదములు స్థాన బహువన పూర్వకముగా గోష్ఠికి వినియోగము చేయ బడును. శ్రీస్వామివారు పార్వేటపూర్తి యొనరించుకుని నేరుగా మహాద్వారము వద్దకు వేంచేయుదురు. అచ్చట హత్తీ రాంజీ మఠంవారి హారతి జరిగి ఆ తిరుచ్చిలోనే పరివా రములతో తిరువీథులు ఉత్సవముగా వేంచేసి మహాద్వార మునకు వచ్చి సన్నిధికి వేంచేయుదురు.

దీపావళీ ఆస్థానోత్సవము: అఖిల బ్రహ్మాండనియన్తయై, (తిరుమల) శ్రీ శేషశైలమునందు భక్తజన రక్షణార్థమై వేంచే సియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి, ఆశ్వయుజ బహుళ అమావాస్య (దీపావళి) దినమున ప్రతి సంవత్సరము ఆస్థానోత్సవము జరుగును.

సంచలన వార్తాపత్రిక
లీడర్ అనకాపల్లి

విశాఖపట్నం | శనివారం 10-3-2018


సీసీ రోడ్లకు శంకుస్థాపన



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: 66వ వార్డు పద్మనాభనగర్‌లో రూ. 15 లక్షలతో సీసీ రోడ్లకు ఎతు అర్చన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు బొద్దేటి విజయ్ కుమార్, నగర టీడీపీ కార్యదర్శి దాడి వెంకటరమేష్, నగర తెలుగుదేశం నాయకులు సందవరపు సోములు, దేశం నాయకులు కంపర రాజ్యలక్ష్మి, చింతాడ పద్మ, దాడి సురేష్, బిల్ల రమణ, అండిబోయిన శ్రీను, కంపర కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఒక వైపు ఎన్ని కష్టాలున్నా ఇటు ప్రగతిని అటు సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పట్టణానికి చెందిన ప్రముఖులు, రాజకీయ పక్షాలకు చెందిన నాయకుల అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.



రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్‌గా ఉందని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.బాలకృష్ణ అన్నారు. లోటు బడ్జెట్‌ను ఏ విధంగా పూడ్చుతారో చెప్పకుండా చరిత్రలో ఇప్పటి వరకు కులాలకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో 70శాతం కౌలు రైతులు వ్యవసాయం చేస్తూ గిట్టుబధర లేక ఆకలితో అలమటిస్తుంటే కౌలు రైతుల ప్రస్తావనే లేకపోవడం అన్యాయమన్నారు. జిల్లాలో సహకార రంగంలో నడుస్తున్న సుగర్ ఫ్యాక్టరీలు మూతపడి ఉంటే బడ్జెట్‌లో కేటాయింపులు చేయకపోవడం అన్యాయమని బాలకృష్ణ అన్నారు.

సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.బాలకృష్ణ



రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కౌలు రైతులకు కేటాయింపులు లేకపోవడం అన్యాయమన్నారు.

సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం



రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకం కూలీలకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఇది తూతూ మంత్రం బడ్జెట్‌గా ఉంది తప్ప రైతు సంక్షేమానికి, రైతు కూలీల సంక్షేమానికి ఉపయోగపడే బడ్జెట్‌గా లేదని అన్నారు.

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు, బలహీన వర్గాల వారందరిని సంతృప్తిపరిచే విధంగా రూపొందించడం హర్షణీయమని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ విల్లూరి పైడారావు అన్నారు. ముఖ్యంగా బడ్జెట్‌లో బీసీ కార్పొరేషన్‌లో 600కోట్లు కేటాయింపు. వైశ్య కులస్తులలో పేదవారిని ఆదుకోవడానికి 30కోట్లు కేటాయింపు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 30కోట్లు కాపు కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు తదితర కార్పొరేషన్లకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా స్వర్గీయ అన్న ఎన్టీ రామారావు ఏ నినాదంతో పార్టీని ప్రవేశపెట్టారో అదే విధానంతో కూడు, గూడు, గుడ్డ ప్రతీ ఒక్కరూ పొందే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. ఇక పోతే యాదవులకు కార్పొరేషన్లు పెట్టి, వారికి కూడా నిధులను కేటాయించి ఉంటే ఇంకా బాగుండేదని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ విల్లూరి పైడారావు అన్నారు.

మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ విల్లూరి పైడారావు



రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణ ప్రవేశపెట్టిన బడ్జెట్ వచ్చే ఎన్నికల్లో ఓట్లు సంపాదించడం మీదనే అధిక దృష్టిసారించారని ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు అన్నారు. ఏకంగా కనివిని ఎరుగని విధంగా 1,91,000 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. మన ఆదాయానికి అందనంత దూరంలో ఎన్నికల ముందు సంక్షేమ పథకాలకు విపరీతంగా వ్యయం చేశారన్నారు. మనకు ఏ మార్గంలో ఆదాయాలు మెరుగుపడ్డాయో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని సురేష్‌బాబు తెలిపారు.

ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్
కనిశెట్టి సురేష్‌బాబు

దళితుల అభివృద్ధే టీడీపీ ధ్యేయం: ఎమ్మెల్యే



గర్భిణీలకు శీమంతం చేస్తున్న ఎమ్మెల్యే పీలా

తుమ్మపాల (అనకాపల్లి, న్యూస్‌లీడర్:
తెలుగుదేశంపార్టీ దళితుల పక్షపాతి పార్టీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిత్యం దళితుల బాగోగులు, అభివృద్ధి గురించి పాటుపడే వ్యక్తి అని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని మామిడిపాలెం గ్రామంలో గల నిర్వహించిన దళితతేజం తెలుగుదేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని దళిత వాడలలో పర్యటించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని నియోజకవర్గంలో ఓడీఎఫ్ గ్రామంగా నిలవాలన్నారు. 1989వ సంవత్సరంలో నిర్మించిన శిథిలావస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించి ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా వారందరికి ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను సంబంధిత అధికారులు పరిశీలించే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. డ్రైనేజీలు, రహదారులు నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దళిత వాడలలో తాగునీటి ఎద్దడికి రెండు చేతి బోర్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రూ.20లక్షలతో రెండు అంగన్వాడీ భవనాలను ప్రారంభించి గర్భిణీలకు శీమంతం కార్యక్రమం నిర్వహించారు. 80లక్షల రూపాయలతో అంతర్గత చంద్రన్న బాట కింద నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరణం చిన్నారావు, ఎంపీటీసీ పూడి దుర్గ, జెడ్పీటీసీ పల్లెల గంగాభవానీ, టీడీపీ నాయకులు కరణం శ్రీనివాసరావు (చెక్కలన్న), పార్టీ మండల అధ్యక్షుడు పచ్చికూర రాము, ఐసీడీఎస్ పీవో కుమారి, జన్మభూమి కమిటీ సభ్యులు, తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

" ప్రభుత్వం చేతివృత్తులను, కులవృత్తులను ప్రోత్సహిస్తుంది

ఎంపీపీ కేవీ సావిత్రి



తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహిస్తుందని ఎంపీపీ కొణతాల వెంకట సావిత్ర అన్నారు. శుక్రవారం మండలంలోని తుమ్మపాల గ్రామంలో శారదావేలీ డవలప్‌మెంట్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శారదా గృహ నిర్మాణ కార్మికుల సంఘం సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గృహ నిర్మాణ కార్మికులు (తాపీ మేస్త్రిలు) నాబార్డు పర్యవేక్షణలో శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం నాబార్డు ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ వృత్తిపరంగా ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవాలని తపన ఉంటేనే జీవితం సఫల్యం అవుతుందన్నారు. ఇటువంటి శిక్షణా తరగతులు ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు పొందుతూ మంచి గృహాలు నిర్మిస్తూ ఈ సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో శారదావేలీ డెవలప్‌మెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కర్రి జోగినాయుడు, బ్యాంకు ఆఫ్ మహరాష్ట్ర మేనేజర్ శేషగిరిరావు, టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, గొర్లి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు భీశెట్టి శుభ సత్యనారాయణ, కార్యదర్శి తాసుబిల్లి నూకరాజు, కోశాధికారి పంచదార్ల వెంకునాయుడు, హెచ్ఎఫ్ఎస్‌హెచ్ ఇంజనీర్ జగది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉగ్గినపాలెం గ్రోయిన్‌కు శంకుస్థాపన

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలోని కొత్తపల్లి బుచ్చెయ్యపేట వద్ద ఉగ్గినపాలెం గ్రోయిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.91లక్షలతో గ్రోయిన్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. మొదటి దఫాగా 43.90లక్షలతో, రెండవ దఫా 46.93 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, మలసాల ధనమ్మ, మలసాల రమణారావు, బుచ్చెయ్యపేట సర్పంచ్ గంగునాయుడు, తేగాడ సర్పంచ్ సిదిరెడ్డి సూర్యనారాయణ, పంచదార్ల సూరిబాబు, బాబర్, మళ్ల సూర్యారావు, పెంటకోట రాము, మలసాల కుమార్‌రాజా, పచ్చికూర రాము, ఉగ్గిన గోవింద, కాండ్రేగుల రమణ, పొనగంటి నూకరాజు, కాయల మురళీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

220కేజీల గంజాయి పట్టివేత



మాడుగుల, న్యూస్‌లీడర్: ఏజెన్సీ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతాలకు గంజాయిని రవాణా చేస్తున్న పెదబయలుకు చెందిన బి.బాలకృష్ణ అనే వ్యక్తిని అరెస్టు చేసి 220 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ గంజాయితో పట్టుబడ్డాడన్నారు. గంజాయితో పాటు గంజాయి రవాణా చేసే కారును స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

11న వినోదలహరి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం శ్రీగౌరీ సేవా సంఘం శ్రీమళ్ల జగన్నాథం కళ్యాణ మండపంలో అనకాపల్లి లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6.30గంటలకు వినోదలహరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లాఫింగ్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ శ్రీకోరుకొండ రంగారావు సారథ్యంలో సమ్మర్ స్పెషల్ వినోదలహరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాస్యప్రియులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మంగళాపురంలో అధికారుల పల్లెనిద్ర



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని మంగళాపురంలో గురువారం రాత్రి అధికారులు పల్లెనిద్ర చేశారు. ఈసందర్భంగా అధికారులు సమావేశమై గ్రామంలోని మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. ప్రజల సమస్యలు గుర్తించారు. ఈ నెలాఖరు లోగా మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ టి.కొండలరావు, తహశీల్దార్ కేవివి శివ, ఏతలు సుబ్బలక్ష్మి, శ్రీఫణి, రాజు, సర్పంచ్ పత్తి రాము, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు

నాతవరం, న్యూస్‌లీడర్:
నాతవరం మండలం కెవి.శరభవరం పంచాయతీ కృష్ణాపురం గ్రామస్థులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు అన్నారు. ఈ మేరకు ఆయన మండల తహసీల్దార్ కనకారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజయ్‌బాబు మాట్లాడుతూ కెవి.శరభవరం పంచాయతీ కృష్ణాపురం చాలా తక్కువ విశాలమైన పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇంటి ఇంటికి మధ్యలో కనీసం దారి కూడా సరిగ్గా లేదన్నారు. ఒక్కొక్క ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు జీవనం సాగించాల్సి వస్తుందని తెలిపారు. గ్రామంలో కొత్తగా పెళ్లి అయిన కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, వెంటనే అధికారులు స్పందించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాపురం గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ధారలమ్మ జాతర మహోత్సవాలు



గరగల్లను ఊరేగిస్తున్న దృశ్యం

సీలేరు, న్యూస్‌లీడర్: మండలంలోని జీకేవీధి దారకొండ ఘాట్‌రోడ్డులో వెలసిన శ్రీదారలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ముహూర్తపు రాటను గురువారం భక్తు శ్రద్ధలతో ఆలయ ధర్మకర్త, ఛైర్మన్ మాదుగుల పాపారావు దంపతులు వేశారు. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమానికి జీకేవీధి తహశీల్దార్ చిరంజీవి పడాలు హాజరయ్యారు. 52 సంవత్సరాలుగా అమ్మవారి పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. పండగకు 10 రోజుల ముందు నుంచే దారకొండ, దుప్పలవాడ పంచాయతీతో పాటు సీలేరు, ఒడిశా ప్రాంతానికి చెందిన చిత్రకొండ వరకు అమ్మవారిని గరగలతో ఇంటింటికి తిరుగుతారు. అమ్మవారి రాకకోసం ప్రతీ భక్తుడు ఎదురు చూస్తారు. ఈ సంవత్సరం ఆలయ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులు తగ్గి వీరభద్రరావు, నడిగొట్ల నాగులు మొత్తం తొమ్మిది మందిని ఎన్నుకున్నట్లు ఛైర్మన్ పాపారావు తెలిపారు.

జిల్లాలో ఒకేఒక్కడిగా గొలుగొండ తహసీల్దార్

ప్రభుత్వ గ్రేడింగ్‌లో ఏ గ్రేడ్‌లో నిలిచిన తహసీల్దార్ అంబేద్కర్



గొలుగొండ, న్యూస్‌లీడర్:
జిల్లా రెవెన్యూ అధికారుల్లో ఒకేఒక్కడిగా నిలిచారు గొలుగొండ తహసీల్దార్ పి. అంబేద్కర్. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలలో రెవెన్యూ అధికారుల పని తీరును బట్టి గ్రేడ్‌లు ప్రకటించిందింది. ఈ మేరకు విశాఖజిల్లా రెవెన్యూ అధికారుల గ్రేడింగ్‌లో గొలుగొండ తహసీల్దార్ అంబేద్కర్ ఒక్కరే ఏ గ్రేడ్‌లో నిలిచి ప్రభుత్వ గుర్తింపు పొందారు. ఈ జిల్లాలో 121 మంది అధికారులకు గ్రేడింగ్‌లను అధికారుల పనితీరును బట్టి ప్రభుత్వం కేటాయించింది. దీనిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించిన రెవెన్యూ యంత్రాంగంలో గొలుగొండ తహసీల్దార్ ఒక్కరికి ఏ గ్రేడ్ దక్కింది. ఈ విధానంలో జాయింట్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారితో పాటు మరో ఇద్దరు అధికారులకు బి గ్రేడ్ దక్కింది. అలాగే 55 మంది రెవెన్యూ అధికారులు సి గ్రేడ్‌లోను, మరో 59 మంది అధికారులు డి గ్రేడ్‌లో ఉన్నారు. 121 మంది జిల్లా అధికారుల్లో గొలుగొండ తహసీల్దార్ అంబేద్కర్ ఒక్కరే ఏ గ్రేడ్‌లో నిలిచి జిల్లాలో ఒకే ఒక్కడిగా పేరొందారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రేడింగ్ విధానంలో జిల్లా మొత్తం మీద ఏ గ్రేడ్ సాధించిన తహసీల్దార్ అంబేద్కర్‌ను పలు రాజకీయ పార్టీల నాయకులు, ఇతర అధికారులు, ప్రజలు ప్రశంసించారు.


గొర్రెలు, మేకలు పెంపకందార్లకు వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించాలి



మాట్లాడుతున్న గంటా శ్రీరామ్

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
మండలంలోని కూండ్రం గ్రామంలో శుక్రవారం ఉదయం గొర్రెలు, మేకలు పెంపకందార్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన విశాఖ జిల్లా గొర్రెలు, మేకలు పెంప కందార్లు సహకార యూనియన్ ఛైర్మన్ గంటా శ్రీరామ్, జిల్లా డైరెక్టర్ ఉరిగిటి శివ సూర్య నారాయణలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలు పెంపకందార్లకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టి 75శాతం సబ్సిడీతో వెయ్యికోట్ల రూపాయలు రుణాలు కేటాయించాలన్నారు. నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మొండి చెయ్యి చూపడాన్ని తీవ్రంగా ఖండించారు. అన్ని కుల ఫెడరేషన్‌లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి తమకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పశు సంవర్ధకశాఖ బడ్జెట్‌తో కలిపివేయడం వల్ల పెద్ద పశువుల పెంపకందార్లకు ఎక్కువగా నిధులు ఖర్చుచేసి, గొర్రెలు, మేకలు పెంపకం దార్లకు ఎక్కువగా నిధులు ఖర్చుచేసి గొర్రెలు, మేకలు పెంపకందార్లకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గొర్రెలు పెంపకందార్ల సంఘాలకు ఎన్‌సీడీసీ నిధులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నంబరు 559. 1016.63 ప్రకారం గ్రామ ప్రాథమిక సహకార సంఘాలకు ఐదు ఎకరాలు మేత కోసం ఇవ్వాలని, గొర్లె పెంపకం దార్లకు చంద్రభీమాతో పాటు గొర్రెలకు ఇన్సూ రెన్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పి.ఈశ్వరరావు, పల్లా రాము పాల్గొన్నారు.

కిటకిటలాడిన సంతోషిమాత ఆలయం



మాడుగుల, న్యూస్‌లీడర్: కేజేపురం జంక్షన్‌లో కొలువై ఉన్న శ్రీసంతోషిమాత ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఛైర్మన్ కాళ్ల అమ్మతల్లినాయుడు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కేజేపురం గ్రామానికి చెందిన లంక శ్రీను, నాగమణి దంపతులు దూరపు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కేజేపురానికి చెందిన భక్తుడు ఆదారి మోదినాయుడు భక్తులకు ఉచితంగా ప్రయాణం చేయడానికి ఆటోను ఏర్పాటు చేసి భక్తులను తరలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాస శర్మ గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.


మద్యం సేవించే కేంద్రంగా ఆర్టీసీ కాంప్లెక్స్



మద్యం బాటిళ్లతో నిండిన ఆర్టీసీ కాంప్లెక్స్

మాడుగుల, న్యూస్‌లీడర్: రాత్రి అయిందంటే ఆర్టీసీ కాంప్లెక్స్ మద్యం సేవించే కేంద్రంగా మారింది. 15 సంవత్సరాల క్రితం 15లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు బాగా ఇరుకు కావడంతో బస్సులు కాంప్లెక్స్‌లోకి వెళ్లడం లేదు. ఆరు నెలల క్రితం అనకాపల్లికి చెందిన ఆర్టీసీ డిపో మేనేజర్ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకువస్తామని మాట ఇచ్చినా పనులు జరగలేదు. దీంతో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు రాత్రి పూట జరుగుతున్న కార్యక్రమాలు చూసి భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఈ పరిస్థితి గమనించి ఆర్టీసీ అధికారులు ఒక మనిషిని కాపలాగా పెట్టాలని, కాంప్లెక్స్ చుట్టు ప్రక్కల నివాసం ఉంటున్న ప్రజలు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



మాడుగుల, న్యూస్‌లీడర్: ప్రభుత్వం అనుమతి లేనిదే ఇసుక అక్రమంగా రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ లోకవరపు రామారావు అన్నారు. శుక్రవారం ఉదయం గొటివాడ అగ్రహారం ప్రాంతంలో పెద్దేరు నదిలో నాటుబళ్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా జరుగుతున్న విషయాన్ని ముందుగా అందిన సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఏపీ 27ఎఎం4800 నంబరు గల ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసుస్టేషన్‌కు తరలించామని తహశీల్దార్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై ప్రతీ రోజు తనిఖీ నిర్వహించే విధంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని, ఈ విషయాన్ని గమనించి ఆ ప్రాంతానికి చెందినవారు సహకరించాలని కోరారు.

గ్రూప్ -1లో రాజాం ఉపాధ్యాయుడి ప్రతిభ



ఇ.అప్పారావు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని రాజాం జెడ్పీ ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఇ.అప్పారావు గ్రూప్ వన్ పోటీ పరీక్షలలో ప్రతిభ చూపి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక సర్పంచ్ నాగులపల్లి సత్యనారాయణ, ఎంఈఓ కే.ఎ.సత్యనారాయణలు అభినందించారు.

గ్రంథాలయానికి మైక్‌సెట్ వితరణ



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
గోపాలపట్నం కళాసేవా పీఠంవారు గోపాలపట్నంలో ఉన్న పౌర గ్రంథాలయానికి "మైక్‌సెట్", 2 మౌత్‌లు గ్రంథాలయాధికారి వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా కళాసేవా పీఠం అధ్యక్షులు సందవరపు సోములు మాట్లాడుతూ "నేడు గోపాలపట్నం గ్రంథాతలయం పరిసర 60 గ్రామాల ప్రజలకు విజ్ఞానాన్ని అందించడమే కాదు, నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే అనేక పుస్తకాలు ఇక్కడ లభించడం వలన సుమారు 50 మంది నిరుద్యోగులు ఈ గ్రంథాలయంలో ఉంటూ చదువుతున్నారన్నారు. గ్రంథాలయానికి ఎమ్మెల్యే గణబాబు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు గ్రంథాలయాన్ని మోడరన్‌గా తయారు చేయడానికి కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు రాపేటి గంగునాయుడు, ఉపాధ్యక్షులు మిద్దె అప్పారావు, ప్రధాన కార్యదర్శి గొరకల రామదాసు, కోశాధికారి చందు సుబ్బారావు (సురేష్‌స్టూడియో), ఆర్గనైజర్స్ పి ఆదినారాయణ, అండిబోయిన శ్రీనివాస్, దొడ్డి గోవింద్, కంపర కనకరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

అచ్చుతాపురం మండల కేంద్రంలో విజిలెన్స్ దాడులు



అచ్చుతాపురం, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం గొర్రెల ధర్మవరంలో శుక్రవారం విజిలెన్స్ అండ్ నిఘా అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 7 టన్నులు పౌర సరఫరాల విభాగానికి చెందిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గొర్రెల ధర్మవరంలో బియ్యాన్ని సేకరిస్తూ ఇక్కడినుంచి దిమిలి తెరివాపల్లి ఉన్న మిల్లుకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసరావు, ఎమ్మార్వో సుమబాల, సివిల్ సప్లై ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



అపర్ణను సత్కరిస్తున్న రత్నాకర్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
స్థానిక డైట్ ఇంజనీరింగ్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ కె.అపర్ణ పాల్గొని మాట్లాడుతూ స్త్రీలేనిదే సమాజం లేదని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. సమాజంలోఆధునికత సంతరించుకున్నా ఇంకా స్త్రీని చిన్నచూపు చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీ పురుషులు ఇరువురు సమానమేనని అన్నారు. స్త్రీలు ప్రపంచంలో అత్యున్నత స్థానాన్ని అధిరోహిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్‌లో... మహిళలను ఆదిశక్తి గానే కాకుండా మహిళగా ప్రతీ ఒక్కరు గౌరవించవలసిన ఎంతైన ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వర్గీయ పీలా మహాలక్ష్మినాయుడు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల వివక్ష లేకుండా చూడాలని ఆమె సూచించారు. ఆడ పిల్లలను సున్నితంగా, మగ పిల్లవాడని కఠినంగా కాకుండా ఇద్దరికి సమాన ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కశింకోట తహశీల్దార్ జ్ఞానవేణి, జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి కొణతాల రత్నకుమారి, కశింకోట ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, అనకాపల్లి జెడ్పీటీసీ పల్లెల గంగాభవానీ, కశింకోట జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, టీపీఆర్‌వో రజని, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ భవనంలో...
సమాజంలో మహిళల సంఖ్య పెరిగే విధంగా చైతన్యం తీసుకురావాలని ప్రజాస్వామ్య రచయిత వేదిక జాతీయ కార్యదర్శి మల్లేశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో మహిళల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెయ్యి మంది పురుషులకు 940 మంది మహిళలు ఉన్నారన్నారు. రాజాన మంగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లక్ష్మీ నర్సమ్మ, శ్రీదేవి, పాతిమ, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు సింహాద్రప్పడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిథులను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

విద్యాధరి ఇంగ్లీషు మీడియం స్కూలులో...
పట్టణంలోని గవరపాలెం పార్కు సెంటర్ వద్ద గల విద్యాధరి ఇంగ్లీషు మీడియంలో ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలను స్కూలు యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వై.శివరామకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు వై.మాలతి పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
శనివారం 10-3-2018

విశాఖపోర్టులో మహిళా దినోత్సవం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పోర్టు సాంబమూర్తి సమావేశ మందిరంలో మహిళాదినోత్సవం నిర్వహించారు. పోర్టు ఎం.టి. కృష్ణబాబు కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఇందిరా తిరుమలరాజు, డిప్యూటీ చైర్మన్ పి.ఎల్.హరనాథ్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



ఆడిట్ అబ్జెక్షన్ లేకుండా శ్రద్ధ వహించండి

లోకల్ ఫండ్ ఆడిట్ ఉప సంచాలకులు హరిప్రసాద్



విశాఖపట్నం:
జీవీఎంసీ సంస్థలో ఆడిట్ అబ్జెక్షన్ లేకుండా శ్రద్ధ వహించాలని లోకల్ ఫండ్ ఆడిట్ ఉప సంచాలకులు హరిప్రసాద్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, జోనల్ కమిషనర్లు, అకౌంట్స్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరింత పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఇ-ఆఫీస్ ద్వారా ఆడిట్ పేరాలను నిర్వహించాలని, అవసరమైన చోట హార్డ్ కాపీలను ఉంచుకోవాలని కోరారు. ఆడిట్ అభ్యంతరాలను వీలైనంత వరకు తగ్గించుకోవాలని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జనరల్ జి.వి.వి.ఎస్.మూర్తి, ఎస్.ఎస్.వర్మ, ఎఫ్.ఎ.& ఎ.ఓ సిహెచ్. ప్రసాదరావు, జోనల్ కమిషనర్లు, ఆడిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నప్రసాద వితరణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :
విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ పర్యటనలో భాగంగా విశాఖ నగరం ఇస్కాన్ సాగర్‌నగర్‌కు విచ్చేసిన అంతర్జాతీయ స్థాయి శ్రీ కృష్ణ చైతన్య సంఘం యుఎస్ఏ, రష్యా, ఫ్రాన్స్, యూరోప్, ఆఫ్రికా దేశాలకు చెందిన గురుకుల విద్యార్థులు ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ప్రాంతంలో గల ఆంధ్ర విశ్వ కళా పరిషత్ ప్రాథ మిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకంలో గురుకుల విదేశీ విద్యార్థులు పాల్గొని పాఠశాల విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక సంస్థ ఇస్కాన్ ద్వారా విద్యార్థులకు చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమ వివరాలను తెలుసుకొన్న గురుకుల విద్యా ర్థులు పోషక విలువలతో కూడిన మంచి ఆహారాన్ని విద్యార్థులకు అందజేస్తున్నందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో ప్రభుత్వం తరపున విశాఖ నగరంలో గల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ చేపడుతున్న విశాఖ నగర ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్, ఇస్కాన్ మాతాజి నితాయిసేవినిలకు అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఇస్కాన్ పిఆర్ఓ ఎం.వి.రాజశేఖర్, స్వరూప్ ప్రభు, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.దామోదరం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె. సలోని, సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

డీఆర్ఎం గ్యాంగ్ ఉమెన్‌తో ముఖాముఖి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: చరిత్రలో సమాజానికి సాధారణ మహిళలు అందించిన అసాధారణ ప్రగతిని గుర్తు చేసుకునే రోజే మహిళా దినోత్సవం అని వాల్తేర్ డివిజన్ రైల్వే మేనేజర్ ముకుల్ శరణ్‌మాథూర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డీఆర్ఎం మాథుర్ గ్యాంగ్ ఉమన్‌లతో రైల్వేస్టేషన్ సమీప ఆర్.ఆర్.ఐ.కే.బిన్ వద్ద ముఖాముఖి నిర్వహించారు. రానున్న రోజుల్లో అందరికీ మంచి భవిష్యత్తు ఉందని, ప్రతిష్ఠాత్మకమైన రైల్వే ప్రగతిలో, రైల్వే భద్రతలో మహిళలు అత్యంత కీలకమైన బాధ్యతలు చేపడుతున్నారన్నారు. అనంతరం గ్యాంగ్ ఉమన్‌లు మాట్లాడుతూ రైల్వే అధికారులు, పని వాతావరణం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన 26 మంది మహిళా కార్మికులను ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఉమన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు సన్మానించినట్లు అసిస్టెంట్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పి.ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు కీలకం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
అగ్నిప్రమాదాల నివారణలో అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎంతో కీలకమైనవని పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు అన్నారు. పోర్టు ఆవరణలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రధాన అగ్నిమాపక భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మేజర్ పోర్టులన్నీ అవసరాలకనుగుణంగా ఆధునిక సదుపాయాలు సమకూర్చుకుంటున్నాయన్నారు. అగ్నిప్రమాదం సంభవిస్తే క్షణాల్లో సిబ్బంది చేరుకుని ప్రాణ నష్టం జరగకుండా నివారించడంతో పాటు విలువైన వస్తువులను కాపాడుతున్నారన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాగరమాల ప్రాజెక్ట్‌లో భాగంగా రైళ్ల రాకపోకలను అనుసంధానించే విధంగా




రూ. 93.70 లక్షల వ్యయంతో నిర్మించిన ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ భవంతిని కూడా ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ పీఎల్ హరనాథ్, అగ్నిమాపకశాఖ జిల్లా అధికారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

10 పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్

విశాఖపట్నం : ఈ నెల 15 నుండి 29వ తేదీ వరకూ జరగనున్న 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా జరిగేలా చూడాలని విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ తెలిపారు . 10వ తరగతి పరీక్షలపై మంగళవారం ముఖ్యకార్యదర్శి జిల్లా విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షను అమలు జరపాలన్నారు. పరీక్షా గదులలో చక్కటి ఫర్నిచరు వుండాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం వుండేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఉదయం 9.30 నుండి 12.15 వరకూ పరీక్షా కేంద్రాలకు దగ్గరగా వున్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని సూచించారు. విద్యాశాఖ కమిషనరు సంధ్యారాణి, డైరెక్టరు తదితరులు పలు సూచనలు చేశారు.
విశాఖపట్నం నుండి పాల్గొన్న జేసీ -2 డా.సిరి మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో పదవతరగతి పరీక్షల కోసం 241 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే సమావేశాలు పర్పాటు చేసి పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర్ రెడ్డి, పోలీసు అధికారులు, ఉప విద్యాశాఖాధికారులు, ఎం .ఇ.ఓలు హాజరైనారు.



అంకెల గారడీ, ఎన్నికల బడ్జెట్




విశాఖపట్నం, న్యూస్‌లీడర్: 2018-19 సంవత్సరానికి రూ.1,91, 063 కోట్లతో బడ్జెట్‌ను ఆర్థికశాఖా మంత్రి యనమల రామకృష్ణుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ విశాఖ జిల్లాకు, ఉత్తరాంధ్రకు మొండి చెయ్యి చూపించదని సీపీయం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నరసింగరావు జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. వారు ఓ పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ ప్రచార ఆర్భాటాలు తప్ప అభివృద్ధిపట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని మరోసారి రుజువైందని, ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగాను, ఎన్నికల బడ్జెట్‌గాను వుందన్నారు. ప్రత్యేకహోదా, విశాఖ రైల్వేజోన్ వంటి విభజన హామీలు కోసం కేంద్రం మెడలు వంచి రాబట్టలేని చంద్రబాబు ప్రభుత్వం కనీసం రాష్ట్ర బడ్జెట్‌లో కూడా సమగ్రమైన దృక్పదంతో వ్యవహరించ కపోవడం అమానుషమన్నారు. 2018-19 బడ్జెట్‌లో ఆర్థిక లోటు రూ.24,205కోట్లు ఎలా భర్తీచేస్తారో స్పష్టంగా తెలియజే యలేదని, ఇరిగేషన్‌కు మొత్తంగా కలిపి గుండగుత్తగా బడ్జెట్ కేటాయించారు. సుజల స్రవంతికి ఎంత కేటాయించారో తెలియలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కోటి ఆశలతో ఉన్న రాష్ట్ర ప్రజల ఆశలపై నీళ్ళుజల్లిన బడ్జెట్‌ని సిపియం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా నిరశిస్తుందని, అంకెల గారడీలు, ఎన్నికలు దృష్టితో కాకుండా ప్రజలకు ప్రయోజనమైన నిర్ధిష్టమైన చర్యలు తీసుకోవాలని సిపియం డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న

గుట్కా స్వాధీనం

ఎన్ఏడి, న్యూస్‌లీడర్: అక్రమంగా రవాణా చేస్తు ఓ ఇంట్లో నిల్వ చేసిన గుట్కాను కంచరపాలెం పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు అంతరాళం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 104 ఏరియాలో నివాసం ఉంటున్న డోకి సంతోష్ కుమార్ కొంతకాలంగా గుట్కా వ్యాపారం చేస్తున్నాడు. కంచరపాలెం గంగానగర్‌లో ఓ ఇంట్లో 50 కిలోల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని వ్యాపారి సంతోష్ కుమార్‌ని అదుపులోకి తీసుకున్నారు. సరుకును జీవిఎంసి ఫుడ్‌ఇన్స్పెక్టర్ కోటేశ్వర్‌కు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. గుట్కాలను ఒరిస్సా ప్రాంతం నుండి రైల్లో దిగుమతి చేసుకుని నగరంలో పలు ప్రాంతాల్లో పలు దుకాణాలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ గుట్కా దిగుమతులు అధికంగా బరంపురం ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల నుంచి ఎక్కువగా విశాఖ ప్రాంతాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు.

12న ఎలయన్స్‌క్లబ్ నూతన కేబినెట్ ప్రమాణ స్వీకారం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సేవాకార్యక్రమాలను నిర్వహించడంలో ముందంజలో ఉండే ఎలయన్స్‌క్లబ్‌కు 2018 సంవత్సరానికి గాను నూతనంగా ఎంపికైన కేబినెట్‌ను క్లబ్ గవర్నర్ పెనుమజ్జి విజయలక్ష్మి ప్రకటించారు. మంగళవీధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన ఉదయం 9 గంటల 30 నిమిషాలకు కొత్త అగ్రహారంలో గల రోటరీ కమ్యూనిటీ హాలులో క్లబ్ వ్యవస్థాపకులు సతీష్ లఖోటియా నూతనంగా ఎన్నికైన కేబినెట్‌చే ప్రమాణ స్వీకారం చేయిస్తారని అన్నారు. 2018 సంవత్సరంకు గవర్నర్‌గా సముద్రాల గురుప్రసాద్, వైస్ గవర్నర్‌గా గురాన అయ్యలు, కేబినెట్ సెక్రటరీగా పిస్సింటి సూర్యనారాయణ, కోశాధికారిగా నడిపిల్లి భరత్, రీజనల్ చైర్మన్‌గా పెనుమజ్జి లుక్కునాథ్, జోన్ చైర్‌పర్సన్‌లుగా గోటేటి హిమబిందు, రాధిక, మహిళా చైర్‌పర్సన్‌గా విమలారాణి ఎంపికయ్యారని అన్నారు. కార్యక్రమంలో తొలుత గురాన అప్పలనరసమ్మ ఆహ్వానపత్రములను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో విమలారాణి, సుభద్రాదేవి, హిమబిందు, పిస్సింటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

10న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నెల 10న జిల్లా ప్రజా పరిషత్ 1 నుండి 7 స్థాయి సంఘ సమావేశాలు జరగనున్నాయని జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వాహణ అధికారి జయప్రకాష్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు రెండవ స్థాయి సంఘం సమావేశంలో గ్రామీణాభివృద్ధి, 11 గంటలకు 4వ స్థాయి సంఘ సమావేశంలో విద్య, వైద్య సేవలు, సాయంత్రం 4, 5 గంటలకు ఏడు, 1వ స్థాయిసంఘ సమావేశాలు పనులు, ప్రణాళిక, ఆర్థిక విషయాల స్థాయి కమిటీలు జిల్లా పరిషత్ చర్‌పర్సన్ అధ్యక్షతన జరుగుతున్నాయన్నారు. 5వ స్థాయి సంఘ స్త్రీ సంక్షేమ, 3వ స్థాయి సంఘం వ్యవసాయం, 6వ స్థాయి సంఘం సాంఘీక సంక్షేమ స్థాయి సమావేశాలు జరుగుతాయన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు

వేద గాయత్రి ఫౌండేషన్ అధ్వర్యంలో దాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. ఉమా మహేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలతోనే అన్నింటా విజయాలు కలుగుతాయన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్.ఓ.డి. రేడియాలజీ, కె.జి.హెచ్. డాక్టర్ ఎస్. సుజాత, వైభవ్ జ్యూయెలర్స్ అధినేత్రి గ్రంథి మల్లిక్, ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్. ప్రధాన కార్యదర్శి అనూరాధలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేదగాయత్రి ఫౌండేషన్ చైర్మన్ యామిజాల రామనర్సింహం, చైతన్య స్రవంతి స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా॥ షిరీన్ రెహమాన్, వేద గాయత్రి ఫౌండేషన్ చైర్మన్ యామిజాల రామనర్సింహం (రాంజీ), ప్రోగ్రామ్ కన్వీనర్ గంటి స్రవంతి, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రయూనివర్శిటీ ఐ.ఎ.యస్.ఇ.లో..

ఆంధ్రయూనివర్శిటీ ఐ.ఎ.యస్.ఇ.లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డా॥టి.షారోన్ రాజు, అసోసియేట్ డీన్, స్టూడెంట్ ఎఫైర్స్ అధ్యక్షతన సమావేశం అయ్యారు. దీనిలో భాగంగా డా॥టి.షారోన్ రాజు మాట్లాడుతూ మహిళామణులు ఈ సమాజాన్ని మహోన్నతమైన స్వర్గసీమగా మార్చడంలో ప్రావీణ్యులు. ఆడపడుచుగా, తల్లిగా, భార్యగా కుటుంబాన్ని పాలించే శక్తిగా ఈ సమాజంలో ప్రాముఖ్యమైన స్థానాన్ని పొందడం మనకు గర్వకారణం.
ఈ కార్యక్రమంలో ఆచార్య ఆర్. శివప్రసాద్, డా॥ నగరాజకుమారి, డా॥ శ్రీదేవి, ఆచార్య ఆర్. శివప్రసాద్, డా॥ మదన్‌మోహన్, డా॥ నగరాజకుమారి, డా॥ తిరుమలాంబ, డా॥ విద్యావతి, డా॥ శ్రీదేవి, డా॥ ప్రసన్నకుమారి, డా॥ పుష్పరాజ్యం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) మహిళా విభాగం, ఐద్వా, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు శివాజీపార్కులో ఘనంగా జరిగాయి. జిల్లాలోని వివిధ మండలాల నుండి వందలాది మంది మహిళా ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు, పాటల పోటీల్లో మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సదస్సుకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.ఎస్. నాగమణి అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న యుటిఫ్ రాష్ట్ర కార్యదర్శి వాగ్దేవి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణను వివరించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ కన్వీనర్ ఎల్. కామేశ్వరి, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఎస్.పద్మ, జిల్లా కార్యదర్శి ఎ.విజయకుమారి, మహిళా విభాగం కన్వీనర్ జి.ఉషారాణి, కోకన్వీనర్ శ్రీలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్, కోశాధికారి టి.అప్పారావు, విద్యా వికాస వేదిక కన్వీనర్ టి.అంబేద్కర్, పెదగంట్యాడ మండలం ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, పెందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి సత్యం, వందలాది మంది మహిళా ఉపాధ్యాయులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

మైక్యూర్ ఆసుపత్రిలో ..

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రముఖ తల్లీపిల్లల ఆసుపత్రి అయిన మైక్యూర్ ఆసుపత్రి విశాఖపట్నంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా విశాఖపట్నం రీజినల్ పి.ఎఫ్. కమీషనర్ టి. ఇందిరా ముఖ్యఅతిథిగా



విచ్చేసి ఆసుపత్రికి చెందిన సుమారు 75 స్త్రీ కార్మికులను ఉద్దేశించి గొప్ప ప్రసంగము చేశారు. ఈ సందర్భంగా స్త్రీ కార్మికులకు నూతన ఉత్తేజాన్ని కలిగించేలా ,సమాజంలో స్త్రీ యొక్క బహుళ పాత్ర, మనుగడ , వికాసంతోపాటు ప్రోత్సాహం, సమానత్వాన్ని చాటేలా పలు సందేశాత్మక ఉదాహరణలు ఇచ్చారు. వేడుకలలో భాగంగా విశాఖపట్నం లోగల స్త్రీలందరికీ మహిళా దినోత్సవ కానుకగా ఉచిత నెఫ్రోలోజి కన్సల్టేషన్, 66 శాతం తగ్గింపు ధరకు ముఖ్యమైన స్త్రీ సంబంధిత వైద్యపరీక్షలతో కూడుకున్న వెల్ వుమెన్ హెల్త్ చెక్ ప్యాకేజిను ఈ నెలాఖరు వరకు స్త్రీమూర్తులకు అందుబాటులో వుంచుతున్నట్టు ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. అనంతరం ఆటల, పలు విభాగాలలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన మహిళలకు బహుమతి ప్రధాన కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో మైక్యూర్ గ్రూప్ సి.ఈ.ఓ. హరికృష్ణ, యూనిట్ హెడ్ పద్మజ, మహేష్‌లు, హెచ్. ఆర్. మేనేజర్ మాధురి పాల్గొన్నారు.

వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంస్థ గౌరవ సలహాదారులు సీహెచ్ పోతురాజు సంస్థ మహిళలను, మహిళా సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ప్రముఖ సంఘ సేవకులు డీఎస్ అగర్వాల్, ఎంఎస్ఎస్ పాత్రుడు, సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు, మహిళలు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక 67 వార్డ్ బుచిరాజుపాలెంకు చెందిన తాండాశ సుధారాణి (27) ఈ నెల 6 వ తేదీ నుండి కనిపించడం లేదని ఆమె కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్ట్ పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదు చేసారు. ఇంటి నుండి వెళ్ళినప్పుడు ఆమె పింక్ కలర్ చుడిదర్ వేసుకుని ఉందని, మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులకు కుటుంబ సభ్యులు తెలిపారు. సీఐ మల్ల శేషు ఆధ్వర్యములో ఎస్ ఐ సురేష్ కేసు నమోదు చేసారు.

ప్రజా భాగస్వామ్యంతోనే మరుగుదొడ్ల నిర్మాణం

కేంద్ర బృందానికి వివరించిన కలెక్టర్



విజయనగరం : జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను స్వచ్ఛ ఉద్యమంలో భాగస్వాములను చేయడం, ఒకేసారి పెద్దఎత్తున మరుగుదొడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం, ప్రభుత్వ యంత్రాంగాన్నంతటినీ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేయడం, మరుగుదొడ్ల నిర్మించుకొనే వారికి బిల్లుల చెల్లింపు సులభతరం చేయడం, మరుగుదొడ్లు నిర్మించే వారికి ముందస్తు ఆర్థిక సహాయాన్ని స్త్రీనిధి ద్వారా అందించడం తదితర చర్యలతో జిల్లాలో చేపట్టిన స్వచ్ఛ ఉద్యమం విజయవంతమై జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించగలిగిందని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ పేర్కొన్నారు. గత ఏడాది మార్చి నెలలో 8వ తేదీన చేపట్టిన వంద గంటల్లో పదివేల మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమం ప్రజా సహకారంతో విజయవంతమైందని, జిల్లాలో స్వచ్ఛ ఉద్యమానికి ఇది ప్రేరణగా నిలిచిందన్నారు.

ప్రత్యేక హోదా ఇవ్వాలని నిరసన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు లొడగల కృష్ణ అధ్వర్యంలో ఆర్‌కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద, ఆర్కేబీచ్‌లో వినూత్న నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర విభజన చట్టంలో వున్న అంశాలన్నిటిని తక్షణమే అమలు చేయాలని, ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆత్మగౌరవంకు సమానంగా అయిన ప్రత్యేక హోదా, విశాఖరైల్వే జోన్ ఇవ్వాలని లోటు బడ్జెట్‌ను తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సనపల వరప్రసాద్, జోగముత్యాలు, రాజేంద్ర ప్రసాద్, ఆనంద్, పెంటిరాజు, అఖిల్, సురేష్, జానకిరామ్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీ ఎంసీ 42 వార్డు మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో శ్రీ రామచంద్ర మిషన్ సమీపములో గల రిటైనింగ్ వాల్ నిర్మాణపనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. జీవీఎంసీ నిధులతో ఈ నిర్మాణ పనులకు సుమారు రూ .44లక్షలతో 77 మీటర్ల విస్తీర్ణంలో ఈ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఏ ఈ మణికుమార్ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు, నగర టిడిపి కార్యదర్శి వాసుదేవరావుచౌదరి, సాంబశివరావు, జన్మభూమి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు బట్టలు, ఆర్థిక సహాయం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు అన్నపురెడ్డి వాణి అన్నారు. ఈమేరకు స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ కాకాణినగర్‌లో టిడిపి మహిళా నాయకురాలు మేడపురెడ్డి పద్మావతి అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరాలు దాటుకుని స్వశక్తితో నిలదొక్కుకుంటూ సమాజానికే ఓ శక్తిగా నిలుస్తోంది స్త్రీ. ప్రతి సామాజిక అంశంలోనూ స్త్రీ తన ముద్రను వేసుకుంటూనే వస్తోంది. ప్రపంచ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. కానీ ఇప్పటికీ ఎంతమంది మహిళలకు వేధింపుల నుంచి విముక్తి కలిగిందంటే సమాధానం లేదు. రోజూ ప్రసారమయ్యే టీవీ సీరియల్స్, సినిమాల్లో మహిళలను కొట్టడం అనేది ఒక ఫ్యాషన్‌గా మారింది. ఈ రెండూ సమాజంపై ఎంతటి ప్రభావం చూపిస్తాయనేది ఎవ్వరూ గ్రహించట్లేదు. గృహహింస, లైంగిక వేధింపులు రెండూ ఎక్కువగానే ఉన్నాయి. సినిమాల్లో వస్తున్న లైంగిక వేధింపులను లైంగిక వేధింపుల్లా గుర్తించకపోవడం కూడా విచారకరం.అని పేర్కొన్నారు. అనంతరము పిల్లా శ్రీదేవి చేతుల మీదుగా పేద మహిళలకు 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. సుమారు 160 మందికి పైగా బట్టలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాకానినగర్ కాలనీ అధ్యక్షులు జగన్మోహన్‌రావు, నారాయణరావు, రాణి, రాధిక స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా భూసమేతుని వార్షికోత్సవ మహోత్సవాలు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఏడాదికోసారి జరిగే బ్రహ్మోత్సవాల మాదిరిగా వార్షికోత్సవాలు ప్రారంభం అవడంతో ఇక్కడ భక్తుల్లో కొండంత సంతోషం వెల్లివిరుస్తోంది. ప్రతీసారి జరిగే వార్షికోత్సవములు కన్నా ఈసారి ప్రత్యేకత ఉండటంతో విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈమేరకు స్థానిక జీవీఎంసీ 39 వార్డు మర్రిపాలెం అప్పయ్యనగర్‌లో గల శ్రీ భూ సమేత విజయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 26వ వార్షికోత్సవ మహోత్సవాలు దేవదాయధర్మాదాయ శాఖ అధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో
సాయంత్రం వేళ జరిగే తిరువీధి సేవల్లో చిమ్మ చీకట్లను పారదోలేలా విద్యుత్తు దీపాలంకరణ ఏర్పాటు చేసి రాజవీధిని శోభాయమానంగా తీర్చిదిద్దరూ వైదిక ఆలయ నిర్వాహకులు ఈ వేడుకను ముందుండి నడిపించారు. మామిడాకుల తోరణాలను కొబ్బరి ఆకులను అలంకరించి పెళ్లి కళ పెంచే విధంగా ఏర్పాట్లు చేసారు. వివిధ రకాల పూల మాలలతో సర్వాంగ సుందరముగా అలంకరించి స్వామివారికి వేకువజామున విశ్వక్షేణ పూజ, పుణ్యాహావచనము, రక్షా స్తోత్ర బంధన, మృత్సంగ్రహణము, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ హోమం, మండప వాహనాలు, పతాక ప్రతిష్ఠ, ధ్వజారోహణము, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం స్వామివారిని ఉభయ దేవేరులతో గరుడ వాహనము గజ వాహనము అనంత వాహనాలపై పురవీధుల్లో ఊరేగించారు. తప్పెటు బృందాలు, తోడ పెద్ది సేవ, నాదస్వర బృందం, విశేష సంఖ్యలో భక్తులు అర్చక స్వాములు, వేద పండితులు, కమిటీ సభ్యులు అధికారులు సిబ్బంది అందరూ స్వామి వారి తిరువీధి ఉత్సవంలో పాల్గొన్నారు. అదే విధంగా స్వామివారికి అమ్మవార్లకు ఎదురు సన్నాహ మహోత్సవం అనంతరం శ్రీస్వామివారికి సర్వాంగ సుందరంగా అలంకరించబడిన వేదికపై కల్యాణ మహోత్సవం అంబరాన్నంటింది. భక్తులకు తీర్థప్రసాదాలు అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా శుక్రవారం నిత్యారాధన విశేష హోమం తీర్థ ప్రసాద వితరణ పండిత సత్కారం జరుగునని ఆలయ కమిటీ నిర్వహణ అధికారి శాస్త్రి తెలిపారు. 10వ తేదీన శనివారం ఉదయం సంతోషము స్త్రీ చక్రస్నానం పూర్ణాహుతి ధ్వజారోహణము మంగళాశాసనము తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం నుండి పుష్పయాగము పవళింపు సేవ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఈ ఈ వార్షిక మహోత్సవాల్లో భాగంగా నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భముగా పలువురు ప్రముఖులు మహిళలు భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ముఖ్యంగా ఈ ఉత్సవాలకు విరాళ దాతలను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు స్వామివారిచే సమర్పించే పవిత్రమైన తలంబ్రాలు శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

భారత్‌కు రావడం అసాధ్యం

సీబీఐకి గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ చోక్సీ ఈ మెయిల్



న్యూఢిల్లీ:
పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో నిందితుడైన గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ మెహుల్ చోక్సీ తాజాగా సీబీఐకి లేఖ రాశారు. ప్రస్తుత పరిస్థితుల్లో విచారణలో సహకరించడానికి తాను భారత్ తిరిగి రావడం 'అసాధ్యం' అని ఆయన పేర్కొన్నారు. దీనికి ఇప్పటికే తన పాస్‌పోర్టు రద్దు కావడం ఒక కారణం కాగా.. అనారోగ్య సమస్యల వల్ల ప్రయాణం చేయలేకపోవడం మరో కారణమని చోక్సీ వివరించారు. పీఎన్‌బీని రూ. 12,700 కోట్లకు పైగా మోసం చేసిన వ్యవహారంలో వజ్రాభరణాల వ్యాపారి నీరవ్ మోదీ, చోక్సీ విదేశాలకు పరారైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణకు రావాలంటూ సీబీఐ పంపిన నోటీసులకు ఏడు పేజీల ఈ మెయిల్‌లో చోక్సీ సుదీర్ఘ వివరణనిచ్చారు. 'పాస్‌పోర్ట్ చట్టం కింద రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీస్ నా పాస్‌పోర్ట్‌ను రద్దు చేసింది. దీంతో నేను భారత్‌కి రావడం అసాధ్యంగా మారింది. అంతే తప్ప విచారణకు హాజరయ్యే విషయంలో నేనెలాంటి షరతులు విధించడం లేదని మనవి చేసుకుంటున్నాను' అని చోక్సీ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. 'భారత్ భద్రతకు ముప్పు' అనే కారణంతో తన పాస్‌పోర్ట్ సస్పెండ్ చేస్తున్నట్లు ఫిబ్రవరి 16న తనకు పాస్‌పోర్ట్ ఆఫీస్ నుంచి ఈ మెయిల్ వచ్చిందని చోక్సీ వెల్లడించారు. తన వల్ల దేశానికి ఏం ముప్పు ఉందన్నది, పాస్‌పోర్ట్‌ను ఎందుకు రద్దు చేస్తున్నదీ పూర్తి వివరణేదీ అందులో లేదని తెలియజేశారు. మరోవైపు, 'అనారోగ్య సమస్య వల్ల కూడా నేను ప్రస్తుతం ప్రయాణం చేసే పరిస్థితి లేదు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో గుండె సంబంధ చికిత్స జరిగింది. అయితే, కిడ్నీ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున మొత్తం చికిత్స ఒకేసారి పూర్తి చేసే పరిస్థితి లేదు. దీంతో ఈ చికిత్స ప్రక్రియ ఇంకా మిగిలి ఉంది. ఈ కారణాల వల్ల నేను కనీసం నాలుగు నుంచి ఆరు నెలల పాటు ప్రయాణించడానికి లేదు. పైపెచ్చు ఒకవేళ నేనిప్పుడు అరెస్టయిన పక్షంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సకు నిరాకరించి, ప్రభుత్వాసుపత్రిలోనే ట్రీట్‌మెంట్ ఇచ్చే అవకాశం ఉంది. దీంతో నాకు సరైన చికిత్స లభించకపోవచ్చు" అని చోక్సీ పేర్కొన్నారు. రూ. 12,700 కోట్ల రుణ కుంభకోణానికి సంబంధించి ప్రొవిజనింగ్ చేసుకునేందుకు పీఎన్‌బీకి రిజర్వ్ బ్యాంక్ దాదాపు నాలుగు త్రైమాసికాల (ఏడాది) వ్యవధినిచ్చే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో కేటాయింపులపై రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయం కోరుతూ పీఎన్‌బీ ఇప్పటికే లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సాధారణంగా లోన్ ఫ్రాడ్ కేసుల్లో కేటాయింపులపై స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉన్నప్పటికీ.. ఇది అసాధారణ సందర్భం కావడంతో పీఎన్‌బీ ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించాయి. మరోవైపు, పీఎన్‌బీ స్కామ్ పరిమాణం మరింతగా పెరగకపోవచ్చని ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి సుభాష్ చంద్ర గర్గ్ పేర్కొన్నారు.

మనం దెబ్బలాడుకోవద్దు.. భారత్‌కు స్పష్టం చేసిన చైనా



ఢిల్లీ:
భారత్-చైనాలు కలహించుకోవడాన్ని మాని ఆనందంతో కలసి నృత్యం చేయాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి పిలుపు నిచ్చారు. తాము పతాక శీర్షికల కోసం ఆరాటపడడం లేదని, అటువంటి ప్రయత్నాలు సముద్రంలో నురుగలా కాసేపటికే చెల్లాచెదురవుతాయని అన్నారు. డ్రాగన్ (చైనా), ఏనుగు (భారత్) రెండూ ఘర్షణ పడకూడదని, నృత్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఇండియా, ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్ చతుర్ముఖ చర్చల పునరుద్ధరణ ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. దీనికంటే తాము చేపట్టిన 'వన్ బెల్ట్, వన్ రోడ్' ప్రాజెక్టుకే ఎక్కువ మద్దతు ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు వంద దేశాలు మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. ఇండో-చైనా సంబంధాల్లో గతేడాది పరీక్షా కాలం ఎదురైందని, అయితే సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నించి విజయం సాధించాయని అన్నారు. ఇందులో వ్యూహాత్మక దార్శనికత దాగి ఉందన్నారు. పరస్పర నమ్మకమే ఇరు దేశాల సంబంధాల్లో అత్యంత విలువైన అంశమని పేర్కొన్న వాంగ్ యి.. ఒకటికి ఒకటి కలిస్తే రెండు మాత్రమే కాదని, 11 కూడా అవుతుందని అభివర్ణించారు.

కిమ్‌తో సమావేశానికి డొనాల్డ్ ట్రంప్ అంగీకారం

మే నెలలోగా ఇరు నేతల భేటీ



ఉత్తర కొరియా : ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌ను కలిసి చర్చలు జరిపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. ఉత్తర కొరియా అణు పరీక్షలు, అపై అమెరికా ఆంక్షలు పెట్టడం, నేతల మధ్య మాటల తూటాలు... ఇలా ఎన్నో నెలల పాటు రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధ మేఘాలు తొలగేందుకు ఇది ఎంతో సహకరిస్తుందని వైట్ హౌస్ వ్యాఖ్యానించింది. ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న సౌత్ కొరియా జాతీయ భద్రతా సలహాదారు చుంగ్ ఈ యాంగ్, శ్వేతసౌధంలో అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, అణు పరీక్షలకు, క్షిపణి ప్రయోగాలను ఆపేందుకు, సౌత్ కొరియాతో కలసి సంయుక్త సైనిక విన్యాసాలు చేసేందుకు కిమ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

వింటర్ ఒలింపిక్స్ తరువాత ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఉన్న ఉద్రిక్త వాతావరణం చల్లబడగా, గడచిన సోమవారం నాడు పాంగ్ యాంగ్ లో కిమ్ తో చుంగ్ ఈ యాంగ్ నాలుగు గంటల పాటు సమావేశమయ్యారు. ఆ వివరాలను అగ్రరాజ్యానికి వివరించిన ఆయన, మే నెలలోగా ట్రంప్, కిమ్ భేటీ ఉంటుందని, అందుకు ట్రంప్ సైతం అంగీకరించారని స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరలో ట్రంప్ ను కలుసుకోవాలని కిమ్ కూడా భావిస్తున్నారని, వీరి భేటీ చారిత్రాత్మకమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

వీఐపీలకు ట్రాఫిక్ 10 నిమిషాలకు మించి ఆపొద్దు

❑ మద్రాసు హైకోర్టు కీలక వ్యాఖ్యలు ❑ రాష్ట్రపతి, ప్రధానికి మినహాయింపు



చెన్నై:
ట్రాఫిక్ నిలిపివేతపై మద్రాసు హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతేడాది మార్చి 22న హైకోర్టు ప్రాంగణంలో ట్రాఫిక్ ను నిలిపేశారని, దాని వల్ల తాను అపాయింట్ మెంట్ తీసుకున్న సమయానికి డాక్టర్ ను కలవలేకపోయానని, దీనిపై నగర ట్రాఫిక్ పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని మద్రాసు హైకోర్టు న్యాయవాది ఎస్. దొరైస్వామి వేసిన పిల్ ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి ఇందిరా బెనర్జీతో కూడిన ధర్మాసనం పలు మార్గదర్శకాలను సూచించింది.

జరిగిన ఘటనలో ఎవరిపైనా చర్యలు తీసుకోవడం లేదని చెప్పింది. అయితే సాధ్యమైనంత త్వరగా నగర ప్రజలను ట్రాఫిక్ సమస్య నుంచి బయటపడేయడమే పిటిషనర్ ఉద్దేశమని చెబుతూ, వీఐపీలు వెళ్తున్నారంటూ ట్రాఫిక్‌ను ఐదు నుంచి పది నిమిషాలకంటే ఎక్కువసేపు నిలిపివేయొద్దని సూచించింది. గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రధాన న్యాయమూర్తి లేక ఇతరులు ఎవరికోసమైనా ట్రాఫిక్‌ను అంతసేపు నిలిపివేయరాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి, ప్రధానిల పర్యటనలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపింది.

ముక్యాల సంస్థాన చివరి మహారాణి మృతి

చెన్నై:
ముక్యాల సంస్థాన చివరి మహారాణి వాసిరెడ్డి రాజ్యలక్ష్మి (94) గత రాత్రి చెన్నైలో చనిపోయారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గతంలో జగ్గయ్యపేట నుంచి ఎమ్మెల్యేగా కూడా ఆమె గెలుపొందారు. కెసిపి షుగర్స్ సిఎండి వెలగపూడి ఇందిరాదత్‌కు రాజ్యలక్ష్మి స్వయాన తల్లి. కాగా రాజ్యలక్ష్మి మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు.

థానేకు ఆల్ ఇండియా కిసాన్ సభ మార్చ్



థానే :
మహారాష్ట్రలోని ఆల్ ఇండియా కిసాన్ సభ(ఎఐకెఎస్) ఆధ్వర్యంలో రైతుల రుణాల పూర్తి మినహాయింపును డిమాండు చేస్తూ 20,000మంది రైతులతో ప్రారంభించిన భారీ ర్యాలీ శుక్రవారం థానేకు చేరుకున్నట్లు ప్రకటించారు. ఉద్యమ కారులు థానే జిల్లాలో షహన్‌పూర్‌కు చేరుకున్నట్లు తెలిపారు. ఈ మార్చ్ మధ్య నాసిక్‌లోని సిబిఎస్ చౌక్‌నుండి మార్చి 5 నుండి ప్రారంభమైన సంగతి తెలిసిందే. ప్రతిరోజూ 30 కిలోమీటర్ల చొప్పున రైతులు మార్చ్ చేస్తూ, మార్చి 12న ముంబయిలోని విధానసభకు చేరుకుంటారని ఆల్ ఇండియా కిసాన్ సభ సభ్యులు పేర్కొన్నారు. మహారాష్ట్ర రైతులు రుణాల పూర్తిమినహాయింపు, కరెంటు బిల్లుల మినహాయింపును డిమాండు చేస్తున్నట్లు తెలిపారు. గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం రుణాల మినహాయింపుకు రూ. 4,000కోట్లు మొదటి విడతకింద ప్రకటించినట్లు తెలిపారు.

గాంధీ చిత్రానికి 41వేల డాలర్లు



వాషింగన్:
మహాత్మా గాంధీ అరుదైన చిత్రాన్ని అమెరికాలో వేలం వేశారు. గాంధీ, మదన్ మోహన్ మాలవీయతో కలిసి నడుస్తున్న ఆ ఫోటో వేలంలో 41,806 డాలర్లు (సుమారు రూ.27లక్షలు) పలికింది. ఆ చిత్రంపై 'ఎం కె గాంధీ' అని ఫౌంటెయిన్ పెన్‌తో సంతకం చేసి ఉంది. అది 1931 సెప్టెంబరులో లండన్‌లో రెండో సెషన్ భారత రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం తీసిన ఫోటో అని బోస్టన్‌కు చెందిన ఆర్ ఆర్ వేలం సంస్థ వెల్లడించింది. భారత నేషనల్ కాంగ్రెస్ తరఫున గాంధీ ఈ సమావేశానికి హాజరయ్యారు. లండన్‌లో 1930 నుంచి 1932 మధ్య బ్రిటన్ మూడు సార్లు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించింది. గాంధీ ఈ ఫోటోపై సంతకం చేసిన సమయంలో కుడి చేతి బొటనవేలులో నొప్పితో బాధపడుతున్నారని వేలం సంస్థ తెలిపింది. ఆయన 1931లో ఆగస్టు 8 నుంచి డిసెంబరు 19 వరకు ఎడమ చేతితోనే రాశారని.. ఆ సమయంలోనే ఈ ఫోటోపై సంతకం చేశారని వేలం సంస్థ తెలిపింది. ఆర్ ఆర్ వేలం సంస్థ ఫిబ్రవరి 17 నుంచి మార్చి 7 వరకు పలువురు ప్రముఖుల ఉత్తరాలు, ఆటోగ్రాఫ్‌లు, కళాకృతులను వేలం వేసింది. ఈ వేలంలో కార్ల్ మార్క్స్ రాసిన ఓ ఉత్తరం 53,509డాలర్లకు అమ్ముడు పోయింది.

సైబర్ క్రైమ్ బాధితురాలిగా కేంద్ర ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి సుజాతారావు



ఢిల్లీ:
కేంద్ర ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి, రిటైర్డు ఐఏఎస్ అధికారి సుజాతారావు మలేషియా వెళ్లేందుకు టిక్కెట్ కొనే ప్రయత్నంలో సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయారు. దీంతో ఆమె సీసీఎస్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కేసు వివరాల్లోకి వెళ్తే... ఫిబ్రవరి 13న మలేషియా వెళ్లేందుకు సుజాతారావు ఆన్ లైన్ లో వీసా, విమాన టిక్కెట్ల వివరాల కోసం గూగుల్ లో సెర్చ్ చేశారు. సెర్చ్ చేస్తుండగా మలేషియా ఆన్ లైన్ వీసా. ఓఆర్జీ వెబ్ సైట్ ఒకటి స్క్రీన్ పై ప్రత్యక్షమైంది. దానిని పరిశీలించిన ఆమె పూర్తి వివరాలు నమోదు చేసి, ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయని అమౌంట్ పే చేయకుండా మధ్యలోనే విరమించుకున్నారు.

అనంతరం తన బ్యాంక్ అకౌంట్ నుంచి రెండు దఫాలుగా 16,605 రూపాయల చొప్పున మొత్తం 33,210 రూపాయలు ట్రావెల్ ఏజెంట్ ఖాతాలోకి బదిలీ అయినట్టు వచ్చిన మెసేజ్ ను చూసి అవాక్కయ్యారు. వెంటనే ట్రావెల్ ఏజెంట్ ను సంప్రదించి, తన డబ్బులు తనకు వాపస్ చెయ్యాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఆ సంస్థ పది రోజుల్లో డబ్బులు వెనక్కి పంపిస్తామని సూచించింది. పదిరోజులు పూర్తయినా డబ్బులు వెనక్కి రాకపోవడంతో ఆమె సీసీఎస్ పోలీసులను ఆశ్రయించారు. ఆ సంస్థపై అనుమానంగా ఉందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఛీటింగ్ కు పాల్పడింది సైబర్ నేరగాళ్లుగా అనుమానిస్తున్నామని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

పాకిస్థాన్‌కు మరో నిక్ నేమ్ పెట్టిన ఇండియా



ఢిల్లీ:
అంతర్జాతీయ వేదికలపై ఇప్పటికే పాకిస్తాన్ ను 'టెర్రరిస్తాన్' అని సంబోధిస్తూ, పాక్ ఉగ్రవాద కార్యకలాపాలను ఎండగడుతున్న ఇండియా, ఇప్పుడు మరో ప్రత్యేక పదాన్ని వాడుతూ పాక్ ను మరింత ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు మొదలుపెట్టింది. జెనీవాలో జరిగిన ఐరాస సమావేశంలో ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కుల విభాగంలో భారత రెండో కార్యదర్శి మినీ దేవి కుమమ్ మాట్లాడుతూ పాకిస్థాన్ ను ఎస్ టీజెడ్ (స్పెషల్ టెర్రరిస్ట్ జోన్)గా అభివర్ణించారు. ఇండియాలో తరచూ వినిపించే ఎస్‌ఈజెడ్ (స్పెషల్ ఎకనామిక్ జోన్)ను తలపించేలా ఆమె ప్రసంగించడం ఆకర్షించింది. పాకిస్థాన్ లో ప్రత్యేక టెర్రరిస్టు జోన్ లు ఎన్నో ఉన్నాయని, సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపాలని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయాలని తాము ఎంతగా డిమాండ్ చేస్తున్నా ఆ దేశం స్పందించడం లేదని ఆరోపించారు. పాక్ లో మానవ హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపించారు. జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో నిజమైన సమస్య పాకిస్థాన్ ఉగ్రవాదమేనని ఎస్ టీజెడ్ లను నడుపుతున్న పాకిస్థాన్ తమను విమర్శించడం ఏంటని ఆమె నిలదీశారు.

త్వరలో ఎయిర్ ఇండియాలో వాటాల విక్రయం



ఎయిర్ ఇండియాలో వాటాల విక్రయానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వం దీనికి సంబంధించిన బిడ్లను త్వరలోనే ఆహ్వానిస్తుందని పౌరవిమానయాన కార్యదర్శి రాజీవ్ చౌబే గురువారం హైదరాబాద్‌లో తెలిపారు. గత ఏడాది ఎయిర్ ఇండియాలో వాటాల విక్రయానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఎయిర్ ఇండియాకు ఉన్న 8.5 బిలియన్ డాలర్ల అప్పును వదిలించుకోవడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఎయిర్ ఇండియాను విక్రయించడానికి ముందే దాని వ్యాపారాలను విభజించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎయిర్ ఇండియా వ్యాపారాలు కొనేందుకు ఇండిగో, ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్, టాటా గ్రూప్, టర్కీకు చెందిన సెలిబీ ఏవియేషన్ హోల్డింగ్స్‌లు ఆసక్తి చూపుతున్నాయి. జనవరిలో ఎయిర్ ఇండియాలో 49శాతం వాటా కొనుగోలుకు విదేశీ సంస్థలకు కూడా అవకాశం కల్పించారు. దీంతో ప్రపంచంలోని దిగ్గజ సంస్థలు కూడా బిడ్డింగ్‌లో పాల్గొంటాయని భావిస్తున్నారు. ఎయిర్ ఇండియాకు ఆరు సబ్సిడరీలు ఉన్నాయి. వీటిల్లో మూడు సబ్సిడరీ సంస్థల నష్టం 4.6బిలియన్ డాలర్లు. వీటికి 1.24 బిలియన్ డాలర్ల విలువైన భూములు ఉన్నాయి. వీటిల్లో రెండు హోటళ్లు కూడా ఉన్నాయి.

ప్రియా ప్రకాశ్ ఒక్క పోస్ట్ సంపాదనెంతో తెలుసా?



ఒక్క సీన్‌తో కుర్రకారును ఫ్లాట్ చేసిన కేరళ కుట్టి ప్రియా ప్రకాశ్ సోషల్ మీడియా వేదికగా ఎంత సంపాదిస్తుందో తెలిస్తే షాక్ అవుతారు. ఓవర్ నైట్ స్టార్‌గా మారిన ఈ మళయాల భామ.. ఒక్క పోస్టుకు ఏకంగా రూ.8 లక్షలు ఆర్జిస్తోంది. ఇక సోషల్‌మీడియాలో ఆమెను అనుసరించేవారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది. ఇంటర్నెట్‌లో నిత్యం బాలీవుడ్ భామలు సన్నీలియోన్ ,దీపికా పదుకునే అంటూ ఫన్నీ కలలుకనే నెటిజన్లు.. ఇప్పుడు ప్రియా ప్రకాశ్ జపం చేస్తున్నారు. ఈ క్రేజ్‌ను క్యాష్ చేసుకోవాలని భావించిన ఈ అమ్మడు ఒక్క పోస్టుకు 8 లక్షలు డిమాండ్ చేస్తోందని ఓ జాతీయ చానెల్ పేర్కొంది. ఇక ప్రియా ఇన్‌స్టాగ్రామ్‌లో 24 గంటల వ్యవధిలోనే 6 లక్షల 6 వేల మంది ఫాలోవర్స్‌తో రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికన్ టీవీ స్టార్, మోడల్ కైలీ జెన్నర్ (8 లక్షల 6 వేలు), ఫుట్‌బాల్ క్రీడాకారుడు క్రిస్టియానో రొనాల్డో (6 లక్షల 50 వేలు) తర్వాత ప్రియానే కావడం విశేషం. ఇక ఫొటో-వీడియో షేరింగ్ యాప్‌లో ప్రియాను అనుసరించే వారి సంఖ్య ఏకంగా యాభై లక్షలకు చేరింది. ఒరు అదార్ లవ్ చిత్రంలోని 'మాణిక్య మలరయ పూవీ' పాట ఎంతో పాపులర్ అయిందో తెలిసిన విషయమే. ఈ పాటకు సామాన్య ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు ఫిదా అయ్యారు. మార్చిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా కొన్ని కారణాలతో వాయిదా పడింది. ఇద్దరి స్కూల్ విద్యార్థుల మధ్య నడిచే ప్రేమ కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్ర టీజర్ ఇప్పటికే విశేష స్పందన రాబట్టుకుంది. ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం





పాల్‌గఢ్:
మహారాష్ట్రలోని పాల్‌గఢ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం రాత్రి ఓ రసాయన కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, 13 మంది గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. పేలుడు శబ్దం కంపెనీకి దాదాపు పది కిలోమీటర్ల దూరం వరకు వినిపించిందని, ఇళ్లు, భవనాలు కంపించాయని పోలీసులు వెల్లడించారు. అయితే పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

రామేదేవ్ కెమికల్ ప్లాంట్‌లోని బాయిలర్ గదిలో ఈ భారీ పేలుడు సంభవించినట్లు అధికారులు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. రసాయన కర్మాగారం పక్కన ఉన్న ఇతర కంపెనీలకు కూడా మంటలు విస్తరించాయని, ఈ కంపెనీల్లో రసాయనాలతో కూడిన డ్రమ్ములు ఉండడం వల్ల మంటలు విస్తరిస్తున్నాయని పాల్‌గఢ్ ఎస్పీ మంజునాథ్ తెలిపారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి 20కిలోమీటర్ల దూరంలో తారాపూర్ అటామిక్ పవర్ స్టేషన్ ఉంది. పెద్ద బాంబు పేలినట్లుగా కనిపించిందని ప్రత్యక్షంగా చూసిన వారు చెప్పారు. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లు, భవనాలు కంపించడంతో స్థానికులు ఒక్కసారిగా భూకంపం వచ్చిందేమోనని భయపడి అంతా ఇళ్లలో నుంచి బయటకు వచ్చారు. వందలాది మంది రాత్రి రోడ్లపై కూర్చున్నారు.

హనుమాన్ విగ్రహంపైనా

దుండగుల ఆగ్రహం





లక్నో :
లెనిన్, పెరియార్, మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలపై దాడుల ఘటనలు మరువక ముందే యూపీలో కొందరు దుండగులు హనుమాన్ విగ్రహాన్ని కూల్చివేసిన ఘటన వెలుగుచూసింది. బలియా సమీపంలోని ఖరూవ్ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో నెలకొల్పిన హనుమంతుడి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విగ్రహంపై దుండగులు ఓ పోస్టర్‌ను అతికించారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి నిందితులను అరెస్ట్ చేస్తామని పోలీసులు చెప్పారు. హనుమాన్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు దశాబ్దం కిందట సురేష్ సింగ్ తన పొలంలో చనిపోయిన వానరాన్ని గుర్తించిన క్రమంలో అక్కడ హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి స్థానికులు అక్కడ పూజలు నిర్వహిస్తున్నారు.

యూపీలో నరేంద్ర మోదీ విగ్రహం ధ్వంసం...

దేశవ్యాప్తంగా జరుగుతున్న విగ్రహాల విధ్వంసం నరేంద్ర మోదీ వరకూ విస్తరించింది. గడచిన నాలుగు రోజుల వ్యవధిలో లెనిన్, పెరియార్ రామస్వామి, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీల విగ్రహాలు ధ్వంసంకాగా, తాజాగా, గత రాత్రి ఉత్తరప్రదేశ్ లోని కౌషంబీ జిల్లా భగవాన్ పూర్ లో ప్రధాని నరేంద్ర మోదీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.

ఈ గ్రామంలో 2014లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీజేపీ నేత బ్రజేంద్ర నారాయణ్ మిశ్రా ఈ విగ్రహాన్ని ఓ శివాలయంలో ఏర్పాటు చేయగా, గ్రామస్థులు పూజలు కూడా చేస్తుండేవారు. ఈ విగ్రహం ముక్కును ధ్వంసం చేశారని తెలియడంతో స్థానికులు పెద్దఎత్తున అక్కడికి వచ్చి తమ నిరసన తెలిపారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. మోదీ విగ్రహం ధ్వంసం నేపథ్యంలో కొంత ఉద్రిక్త పరిస్థితి తలెత్తగా, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై తీవ్ర చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్న ఘటనలు చోటుచేసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్ష కూటమి పరాజయం నేపథ్యంలో త్రిపురలో తొలుత లెనిన్ విగ్రహాన్ని బుల్డోజర్ సాయంతో కూల్చివేసిన ఘటన కలకలం రేపింది. ఇక తమిళనాడులోని తిరుపత్తూర్‌లో ద్రావిడ సిద్ధాంతకర్త పెరియార్ ఈవీ రామస్వామి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు.

ఈ ఘటనకు సంబంధించి బీజేపీ, సీపీఐకి చెందిన ఇద్దరు కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఇదే ఒరవడిలో పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ విగ్రహాన్ని, యూపీలోని మీరట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. చివరికి మహాత్మా గాంధీ విగ్రహాన్నీ దుండగులు విడిచిపెట్టలేదు. కేరళలోని కన్నూర్ జిల్లా తలిపరంబ వద్ద గాంధీ విగ్రహాన్ని కొందరు ధ్వంసం చేశారు. విగ్రహాల కూల్చివేతపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శనివారం 10-3-2018

నిన్న రవితేజ హీరోగా దర్శకుడు శీను వైట్ల దర్శకత్వంలో రూపొంద బోయే కొత్త సినిమా 'అమర్ అక్బర్ అంటోనీ' షూటింగ్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. మిస్టర్ డిజాస్టర్ తర్వాత కొన్నాళ్ళు మాయమయిపోయిన శీను వైట్ల ఈ సారి పక్కా స్క్రిప్ట్ తో తన మొదటి సినిమా 'నీ కోసం' హీరో రవితేజ కోసం మంచి ఎంటర్ టైనర్ రాసుకున్నట్టుగా తెలుస్తోంది. నిన్న

శీను పిల్లలు ఎందుకు వచ్చారు

వేడుకలో అందరిని ఆకట్టుకున్న అంశం మరొకటి ఉంది. అదే శీను వైట్ల కూతుళ్ళ సందడి. మొదటి కూతురు ఆనంది క్లాప్ కొట్టగా రెండో పాప ఆధ్యా కెమెరా స్విచ్ ఆన్ చేసింది. ఇది గమనించిన అందరు సెంటిమెంట్ ఏమో అనుకున్నారు కాని నిజానికి కారణం వేరట. నిన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని వాళ్ళకు గౌరవం ఇచ్చే సూచికగా తన ఇద్దరు కూతుళ్ళని ఇందులో పాలు పంచుకునేలా చేసానని అంతే తప్ప సెంటిమెంట్ లాంటి కారణం కాదని క్లారిటీ ఇచ్చేసాడు. శీను వైట్లకు ఇది చావో రేవో తేల్చుకోవాల్సిన సినిమా.

మకుటాయమానం... ది డ్యాన్స్ ఇండియా మహిళా దినోత్సవం





● ప్రశంసలు కురిపించిన పద్మభూషణ్ డాక్టర్ సరోజా వైద్యనాథన్, విశ్రాంత ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎస్. చెల్లప్ప

● 12 మంది నాట్యనిపుణులకు టార్చ్ బేరర్స్, బీకన్స్ ఆఫ్ లైట్, రేస్ ఆఫ్ హోప్, కిండిల్డ్ స్పిరిట్ పురస్కారాల ప్రదానం



విశాఖపట్నం, మార్చి 8 : ఈ యేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్ర లో మకుటాయ మానంగా నిలుస్తుందని ప్రఖ్యాత భరతా నాట్య కోవి దురాలు పద్మ భూషణ్ డాక్టర్ సరోజా వైద్య నాథన్ కితాబిచ్చారు. 'ద డ్యాన్స్ ఇండియా' అంత ర్జాతీయ మహిళాదినోత్సవ పురస్కా రాలు-2018 వేడుక గురువారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నట రాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ ఆధ్వర్యాన కళాభారతి ఆడి టోరియంలో దేదీప్య మానంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మభూషణ్ డాక్టర్ సరోజా వైద్యనాథన్ మాట్లాడుతూ దేశ విదేశాల్లో పేరెన్నికగన్న భారతీయ సంప్రదాయ నృత్య నిపుణుల్ని ఏర్చి కూర్చి మహిళాదినోత్సవ వేడుకలో అపూర్వరీతిన సత్కరించడం తన జీవి తంలో మరపురాని అనుభూతిగా అభిర్ణిం చారు. ఈ రోజుల్లో భారతీయ సాంస్కృ తిక విలువలకు పెద్ద పీట వేస్తూ ప్రపంచ దేశాలకు తలమానికమైన మన సంస్కృతి, సంప్రదాయ కళలను లోతుగా అధ్య యనం చేస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో మేగజీన్ నిర్వహించడం కత్తిమీద సామే. అటువంటి ఒక ప్రచురణామాధ్యమ సంస్థ 'ద డ్యాన్స్ ఇండియా' దేశం నలు చెరగుల నుంచీ నాలుగు విభాగాల్లో ఎంపిక చేసిన నాట్య నిపుణులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సత్కరించడం భారతీయ మూలా లను పున: ప్రతిష్ఠించుకోవడమేనని గౌరవ అతిథి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్. చెల్లప్ప శ్లాఘించారు. ఈ ఉత్సవ నిర్వహణ ద్వారా ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక ఛీఫ్ ఎడిటర్ బీఆర్ విక్రమ్ కుమార్ (బత్తిన విక్రమ్ గౌడ్) ముందు చూపు, దార్శనికత భారతీయ సాంస్కృతికోద్ధరణ పరిణామాల్లో ఒక నవ శకానికి నాంది పలికిందని ఆయన కొని యాడారు. పురస్కార గ్రహీ తలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

పురస్కార గ్రహీతలు వీరే...!

ద డ్యాన్స్ ఇండియా ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే అవార్డ్స్- 2018కిగాను నాలుగు విభాగాల్లో ఒక్కో విభాగం నుంచి నిర్వాహకులు ముగ్గుర్ని ఎంపిక చేశారు. 'టార్చ్ బేరర్స్' (వెలుగు దివిటీలు) విభాగంలో తమిళనాడుకు చెందిన భరతనాట్య నిపుణురాలు 'పద్మశ్రీ' చిత్రా విశ్వనాథన్, మణిపూర్ రాష్ట్రానికి చెం దిన మణిపురి నట్య కళాకారిణి ఎన్ . అముసానా దేవి, ఒడిషాకు చెందిన ఒడిస్సీ నాట్య నిష్ణాతురాలు సుజాతా మహాపాత్రో, 'బీకన్స్ ఆఫ్ లైట్' (విశిష్ఠ దీప శిఖ) విభాగంలో న్యూ ఢిల్లీకి చెందిన కూచిపూడి నాట్య నిపుణురాలు షాలు జిందాల్, హైదరాబాద్‌కు చెందిన సింహనందిని నాట్య సంస్థ నిర్వాహకురాలు ఓలేటి రంగమణి, బెంగళూరు చెందిన భరతనాట్య నిపుణురాలు డాక్టర్ స్వప్న వెంకటేష్ పురస్కారా లందుకున్నారు. అలాగే 'రేస్ ఆఫ్ హోప్' (ఆశా కిరణాలు) విభాగంలో మహారాష్ట్రకు చెందిన భరతనాట్యకోవిదురాలు కాశ్మీరా త్రివేది, విశాఖకు చెందిన కూచిపూడి నిష్ణాతురాలు సూడగాని గీతా నారాయణ్, ఢిల్లీకి చెందిన భరతనాట్య కణాకారిణి ఆల్కా షా, కిండిల్డ్ స్పిరిట్ (రగిలిన తృష్ణ) విభా గంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన భరతనాట్య నిష్ణాతు రాలు ప్రేర్ణ గంగోపాధ్యాయ, సింగపూర్‌కు చెందిన భరతనాట్య కళాకారిణి ఇషిత పాయ్ రాయ్కర్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన భరతనాట్య కళాకారిణి అర్పిత సేన్ లహరి ఈ పురస్కారాలందుకున్నారు.

ఈ ఉత్సవాలను ముఖ్య అతిథి డాక్టర్ సరోజా వైద్యనాథన్, గౌరవ అతిథి డాక్టర్ ఎస్. చెల్లప్ప, ద డ్యాన్స్ ఇండియా ముఖ్య సంపాదకులు బీఆర్ విక్రమ్ కుమార్, విశిష్ఠ అతిథులు రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షులు భోగేశ్వర రావు, పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రొఫెసర్ డీ.వీ.ఆర్ మూర్తి, ఆచార్య వి. బాల మోహన్ దాస్, ఆదాయపన్నుల శాఖ అధికారులు అరవిం దాక్షన్, రవిశంకర్ నారా యణ్ ప్రభృతులు లాంఛ నంగా జ్యోతి వెలిగించి ప్రారం భించారు. ఢిల్లీకి చెందిన అల్కాషా (భరత నాట్యం), పశ్చిమ బెంగాల్‌కు చెందిన (అర్పితా సేన్ లహరి (భరత నాట్యం), ఇషితా పాయ్ రాయ్కర్ (భరతనాట్యం /సింగపూర్), అముసోనా దేవి (మణిపురి నాట్యం) అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల్ని మైమర పించారు. రోటేరియన్ శైలజ కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. విశేష సంఖ్యలో హాజరైన ప్రేక్షకులతో ఆడిటోరియం కిటకిటలాడింది.



ఉత్సవాన్ని ప్రారంభిస్తున్నపద్మభూషణ్ డాక్టర్ సరోజా వైద్యనాథన్, డాక్టర్ ఎస్. చెల్లప్ప చిత్రంలో విక్రమ్ తదితరులు

మహిళా శక్తికి జోహార్!

స్వాతి ప్రమోటర్స్ కృష్ణారెడ్డి

విశాఖపట్నం : ప్రతీ మహిళలోనూ మాతృ స్వరూపాన్ని భావించేవారికి అన్నింటా విజయమే లభిస్తుందని స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్ స్వాతికృష్ణారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సీతమ్మ ధారలో గల స్వాతి ప్రమోటర్స్ ప్రధాన కార్యాలయంలో తమ సంస్థలో పని చేస్తున్న మహిళా సిబ్బందిని ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లవారు జామున నిద్రలేచినప్పుడు నుంచి రాత్రి విశ్రమించే వరకూ అన్నింటా ప్రధాన పాత్ర పోషిస్తున్న మహిళా లోకానికి కృత జ్ఞతగా నిత్యమూ మహిళా దినోత్సవం నిర్వహించ వలసిన అవ సరముందని ఆయన భావించారు. ఈ సందర్భంగా తమ సంస్థలో పనిచేస్తున్న మహిళా సోదరీమణులందరికి మహిళాది నోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా జిఎంఎస్, డిజిఎంఎస్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆదర్శ మహిళలకు ఘన సత్కారం



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ అడ్వైజర్ బోర్డు మెంబర్ మళ్ళ అనూషా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వెల్ఫేర్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మళ్ళ అరుణకుమారి విచ్చేశారు. అనంతరం నగరంలో వివిధ రంగాల్లోని ఆదర్శ మహిళలను ఘనంగా సత్కరించారు.

ఘనంగా పైసామాస్టారు జన్మదిన వేడుకలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్ : మంచిని పెంచే ప్రతీ ఒక్కరికి సమా వేశంలో మంచిపేరుతో పాటు గుర్తింపు ఉంటుందని మాజీ మున్సిపల్ ఛైర్మన్ మళ్ల సాంబశివరావు అన్నారు. జీవీఎంసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ కేఎన్‌వీ సత్యనారాయణ (పైసా మాస్టారు) 60వ జన్మదిన వేడుకలు గవరపాలెం సోదర సంక్షేమ సమితి కార్యాలయంలో స్నేహితులు, బంధు వుల మధ్య వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొణతాల రఘునాధ్ మాట్లాడుతూ పైసా మాస్టారు కుటుంబంతో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ అర్బన్‌జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, మాజీ కౌన్సిలర్లు పీలా రాముడు, కేఎం నాయుడు, పెతకంశెట్టి జగన్మోహన్, డీవీ కృష్ణారావు, పొలమరశెట్టి చందు, బుద్ద శ్రీను, మళ్ల నర్సింగరావు, పీవీ రమణ, కొణతాల పూర్ణ చంద్రరావు, దాడి రవికుమార్, బుద్ద భూలోక నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పైసా మాస్టారుకు జన్మదిన శుభాకంక్షలు తెలియజేస్తున్న పట్టణ ప్రముఖులు

వేడుకగా వైసీపీ మహిళా దినోత్సవం

మద్దిలపాలెంలోని వైఎస్సార్ సీపీ నగర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు గరికిన గౌరీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రోజా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. పార్టీ నగర అధ్యక్షుడు మళ్ల అరుణ కుమారికి, లెబెన్స్ హిల్ఫే వ్యవస్థాపకురాలు సరస్వతి దేవిలను సత్క రించారు. ఈ సందర్భంగా ఆభరణ జ్యూవెలరీ సంస్థ పది మంది వితం తవులకు మూడువేలు చొప్పు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమరనాథ్, సమన్వయ కర్తలు వంశీకృష్ణ శ్రీనివాస్, చంద్రమౌళి, తిప్పల నాగిరెడ్డి శాలువాతో రోజాను సత్కరించారు.



కార్య క్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్, అనకాపల్లి పార్లమెంటరీ కోఆర్డినేటర్ వరుదు కల్యాణి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సబీరాబేగం, శ్రీదేవి వర్మ, యువశ్రీ. పీలా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**